# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 138 శనివారం 15 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూలై 14:**

ప్రధాని నరేంద్ర మోదీ రెండురోజుల పర్యటన నిమిత్తం ఫ్రాన్స్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే గురువారం ప్యారిస్‌లో ల్యాండ్ అయిన ప్రధానికి అరుదైన గౌరవం లభించింది. ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బోర్నే స్వయంగా విమానశ్రయానికి వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడే ప్రధాని సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రధాని మోదీని 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్' పురస్కారంతో సత్కరించారు. అలాగే మోదీ కోసం ప్యారిస్‌లో ప్రైవేట్ డిన్నర్ ఏర్పాటు చేసిన మేక్రాన్? మోదీకి ఈ అత్యున్నత పురస్కారాన్ని బహుకరించారు. ఫ్రెంచ్ పురస్కారాల్లో లేదా మిలటరీ అవార్డులలో ఇదే అత్యున్నత పురస్కరాం. అయితే ఇలాంటి పురస్కారం భారత ప్రధానికి దక్కడం ఇదే తొలిసారి కావడం

03

# జయహో... ఇస్రో

## చంద్రయాన్ 3 గ్రాండ్ సక్సెస్

## మోడీ అభినందనలు

**నెల్లూరు, జూలై 14:**

జాబిల్లి రహస్యాలను మానవాళికి అందించే అపురూప కార్యం విజయవంతమయ్యింది. ఒకటీ రెండూ కాదు.. నాలుగేళ్ళ ఇస్రో శాస్త్రవేత్తల అవిశ్రాంత కృషి తొలిదశ విజయవంతంగా పూర్తయ్యింది. మానవ మేధస్సుకు మచ్చుతునకలాంటి చంద్రయాన్-3 రాకెట్ నింగిలోకి దూసుకెళ్ళింది. శాస్త్రవేత్తల కరతాళ ధ్వనుల మధ్య ఆనందం అంబరాన్నంటింది. నింగికేగిన చంద్రయాన్ ? 3 యావత్ భారతాన్ని నిబిడాశ్చర్యంలో ముంచేస్తూ భారత కీర్తి పతాకను దశదిశలా చాటింది. మూడు దశలు పూర్తిచేసుకొని.. విజయవంతంగా నింగిలోకి దూసుకెళుతోంది. మధ్యాహ్నం 2.35 నిముషాలకు నింగిలోకి దూసుకుపోయిన చంద్రయాన్ 3 స్పేస్‌క్రాఫ్ట్...విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. చంద్రయాన్ 3 బరువు 3,921కిలోలు. భూమి నుంచి చంద్రుడి వరకూ దాదాపు 4 లక్షల కిలోమీటర్ల వరకూ ప్రయాణిస్తుంది. దీన్ని బాహుబలి రాకెట్‌గా చెప్పిన ఇస్రో ఆ తరవాత దానికి 3 గా పేరు పెట్టింది. దీని బరువు 642 టన్నులు. జాబిల్లిలోని రహస్య జాడలు కనుక్కునేందుకు చంద్రాయన్ -3 నింగిలోకి దూసుకెళుతోన్న దృశ్యాలు యావత్ భారతావనిని సంభ్రమాశ్చర్యాల్లో ముంచేశాయి.మొదటి దశను దాటి రెండో దశలోకి ప్రవేశించింది. రాకెట్ ప్రయోగాన్ని 3 దశల్లో నిర్వహిస్తుండగా.. చంద్రయాన్-3 ల్యాండర్, రోవర్‌ను ఎల్‌వీఎం రాకెట్ నింగిలోకి మోసుకెళ్తుంది. 40 రోజుల పాటు సుదీర్ఘ ప్రయాణం సాగనుంది. సుమారు 3.84 లక్షల కిలోమీటర్లు ప్రయాణించనుంది. భూకక్ష్యలో 24 రోజులపాటు భ్రమణం చెందుతుంది. ఆగస్టు 23వ తేదీ లేదా 24వ తేదీన జాబిల్లిపైకి ల్యాండర్ చేరుతుంది.చంద్రయాన్-3 రాకెట్ విజయవంతంగా భూకక్ష్యలోకి చేరింది. 24 రోజుల పాటు భూకక్ష్యలో భ్రమణం చెంది.. ఆ తరువాత చంద్రునివైపు పయనించనుంది. చంద్రుడి దక్షిణ ధృవంలో ఈ చంద్రయాన్-3 ల్యాండ్ అవనుంది. కాగా, చంద్రయాన్ -3 ప్రయోగం సక్సెస్ అవడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు.


24 రోజుల పాటు భూమి చుట్టు ప్రదక్షిణ

చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. మొత్తం మూడు దశలనూ దాటుకుని రాకెట్ కక్ష్యలోకి దూసుకెళ్లింది. ప్రపల్షన్ మాడ్యూల్ రాకెట్ నుంచి విడిపోయినట్టు ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్ 3 ఉపగ్రహం చంద్రుడి వైపుగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. చంద్రయాన్ 3 ని ఎల్వీఎం 3 రాకెట్ ద్వారా భూ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టామని తెలిపారు. 24 రోజుల పాటు ఇది భూమి చుట్టూ ప్రదక్షిణలు చేయనుంది.. ఇక్కడ సాఫ్ట్‌ల్యాండింగ్ అయితే...ఈ ప్రయోగం పూర్తి స్థాయిలో విజయవంతం అయినట్టు లెక్క.ఈ ప్రయోగంపై స్పేస్ మినిస్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ స్పందించారు. ఈ చరిత్రలో భాగమవుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందని వెల్లడించారు. ఇండియా మొత్తం గర్వపడేలా చేసినందుకు ఇస్రోకి అభినందనలు తెలిపారు. కౌంట్‌డౌన్ పూర్తైన వెంటనే రాకెట్ నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. మొత్తం మూడు దశల్లో ఒక్కో దశను సక్సెస్‌ఫుల్‌గా దాటుకుంటూ వెళ్లింది




02

## శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



03

# నార్త్ లో అతివృష్టి... సౌత్ లో అనావృష్టి


**న్యూఢిల్లీ, జూలై 14:**

భారత ఉత్తరాది రాష్ట్రాలు కుండపోత వర్షాలతో మునిగిపోతుంటే దక్షిణాది రాష్ట్రాలు మాత్రం వానల కోసం ఎదురుచూస్తున్నాయి. గత కొన్ని రోజులుగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఢిల్లీ-ఎన్‌సిఆర్ వర్షం విధ్వంసం సృష్టించడమే కాక భారీ ఆస్తి నష్టం, ప్రాణనష్టానికి దారితీసింది. మరోవైపు తమిళనాడు మినహా కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో.. జార్ఖండ్, బీహార్, అస్సాం, త్రిపుర, మిజోరాం, మేఘాలయ వంటి ఈశాన్య రాష్ట్రాల్లో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని జాతీయ మీడియా పేర్కొంది.అయితే తొలకరి జల్లులు కురవాల్సిన సమయం ఆసన్నమైనప్పటికీ తెలుగు రాష్ట్రాలపై వరుణుడు కరుణించడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు రోజులుగా అడపాదడపా ఒక మోస్తరు వర్షాలు పడుతున్నా.. తెలంగాణ జిల్లాలను వర్షాలు మరిచిపోయాయేమో అన్నట్లుగా ఇటువైపు వాన జల్లుల ఆచూకీ కూడా లేదు. మొత్తం 33 జిల్లాలకు 22 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదవుతుండగా.. కృష్ణా, గోదావరి బేసిన్‌లకు ఒక్క చుక్క నీరు కూడా చేరలేదు. ప్రాణహిత మినహా , ఈ 2 ప్రధాన నదుల పరీవాహకాల్లో ప్రవహించే 53 పెద్ద, చిన్న ఉపనదులు అన్నీ దాదాపు ఎండిపోయాయి.

మరోవైపు లోటు వర్షపాతం ఈ ఏడాది ఖరీఫ్(వనకాలం)పై నీడను కమ్మేసేలా చేసింది.



03



## నిర్మలా సీతారామన్‌కు పార్టీలో కీలక బాధ్యతలు

**న్యూఢిల్లీ, జూలై 14:**

భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. అందులో భాగంగా ఇప్పటికే పలు రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర అధ్యక్షులను మార్పు చేయడమే కాకుండా.. రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ లను మార్చడం.. రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్ లను నియమిస్తూ బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర

03

# స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన దుర్గాబాయి దేశ్ ముఖ్

**-నేడు ఆ ఫ్రీడమ్ ఫైటర్ జయంతి**

స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్, వారు పేరుపొందిన స్వాతంత్ర్య సమరయోధురాలే కాకుండా ఒక సామాజిక కార్యకర్త కూడ. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జూలై 15, 1909 న కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్‌లో), 1942లో ఎల్.ఎల్.బి పూర్తిచేసింది.న్యాయశాస్త్రం చదివి మద్రాసులో హైకోర్టు వద్ద ప్రాక్టీసు ప్రారంభించింది దుర్గాభాయి దేశముఖ్ రాజకీయ నాయకురాలు కూడా ఆమె భారతదేశం యొక్క రాజ్యాంగ సభ మరియు భారతదేశం యొక్క ప్రణాళికా సంఘం సభ్యురాలు. దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు ఏ మాత్రం ఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందజేసింది. ఈమె స్థాపించిన రెండు ఆసుపత్రులు, మూడు పాఠశాలలు, రెండు కాలేజీలు నేటికీ స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

స్త్రీల అభ్యున్నతి కోసం ఈమె ఆధ్వర్యంలో 1937లో చెన్నైలో ఆంధ్ర మహిళా సభ స్థాపించబడింది. ఈమె 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి, సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చింది. 1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు వాలంటీరుగా పనిచేస్తూ నెహ్రూ వద్ద టిక్కెట్ లేని కారణము చేత ఆయనను అనుమతించక, తన కర్తవ్య నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలను పొందింది. ఆ పై మహాత్ముని ఆంధ్ర పర్యటనలలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించింది. ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని అరెస్టు కాబడింది. భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 1950 వరకు సభ్యురాలిగా పనిచేసిన పిమ్మట, 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసారు. ఆ సందర్భములో సి.డి.దేశ్‌ముఖ్‌తో కలిగిన పరిచయం పరిణయానికి దారి తీసింది. వీరి వివాహము 1953 జనవరి 22న జరిగింది. ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు (సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్) వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసారు. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పనిచేసారు. వీరి స్వీయచరిత్ర భాషించిన శిలలు అన్న పేరుతో వెలువడింది. 1958లో హైదరాబాదులో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహిళా వసతిగృహ ఏర్పాటుకై పాటుపడటమేగాక రాష్ట్రమంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు మరియు వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. .

ఆంధ్ర విశ్వవిద్యాలయంనుండి గౌరవ డాక్టరేట్1971 - నెహ్రూ లిటరసీ అవార్డు వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా వచ్చింది. ఈమెకు1975 సంవత్సరంలో భారతప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. అదే సంవత్సరం ఆవిడ భర్త సి.డి.దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందారు. ఈమె చిత్రంతో భారతప్రభుత్వం ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది.

ఈమె జ్ఞాపకార్థం రాజమండ్రిలోని కోటిపల్లి బస్టాండు వద్ద గల స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ విగ్రహంను స్థాపించారు. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారు 1998లో ఈవిడ పేరున డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డును నెలకొల్పారు. ఈ వార్షిక అవార్డు మహిళాభ్యున్నతికి పాటుపడే స్వచ్ఛంద సంస్థకై ఉద్దేశించబడింది. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ వారు 2006లో ఈవిడ పేరున దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌ను నెలకొల్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1987లో నెలకొల్పబడిన సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ 2006లో డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌గా నామాంతరం చెందింది. చైతన్య సేవా ప్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి...1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు. మరణంలేని ఓ వ్యవస్థగా ఆమె ఎప్పుడూ మనమధ్యనే చిరస్థాయిగా జీవించి ఉన్నారు.



# జయహో... ఇస్రో

(మొదటిపేజీ తరువాయి)

రాకెట్. ఆ తరవాత ప్రపల్షన్ మాడ్యూల్ విడిపోయి విజయవంతంగా చంద్రయాన్ 3 కక్ష్యలోకి చేరుకుంది. మూడో దశ పూర్తైన వెంటనే ఇస్రో శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఒకరికొకరు అభినందనలు చెబుతూ సంబరాలు చేసుకున్నారు. 3.5లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణించిన తరవాత చంద్రయాన్ 3 చంద్రుడి కక్ష్యలోకి చేరుకుంటుంది

శాస్త్రవేత్తల నిబద్ధతకు ఈ ప్రయోగమే నిదర్శనం

చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇస్రోకి అభినందనలు తెలిపారు. భారత దేశ అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందని ప్రశంసించారు. చంద్రయాన్ 3 ప్రతి భారతీయుడి కలల్ని, ఆకాంక్షల్ని మోసుకెళ్లిందని అన్నారు. ఇది మన శాస్త్రవేత్తల పట్టుదలకి, నిబద్ధతకి నిదర్శనం అని కొనియాడారు. “భారత దేశ అంతరిక్ష చరిత్రలో చంద్రయాన్ 3 కొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశంలోని ప్రతి పౌరుడి ఆకాంక్షల్ని, కలల్ని ఇది నింగిలోకి మోసుకెళ్లింది. మన శాస్త్రవేత్తల నిబద్ధతకు ఈ ప్రయోగమే నిదర్శనం. వాళ్ల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకి సెల్యూట్”

**- ప్రధాని నరేంద్ర మోదీ**

## స్లింగ్ షాట్ తో ప్రయోగం

మీకు వడిసెల తెలుసు కదా. పొలాల్లో ప్రత్యేకించి కంకులు ఉండే మొక్కజొన్న లాంటి పొలాల్లో పిట్టలు వాలితే రైతులు వడిశెల చిన్న రాయిపెట్టి చేత్తో గిరగిరా తిప్పి విసురుతూ ఉంటారు. పిట్టలు రాయి శబ్దానికి ఎగిరి పారిపోతుంటాయి. జస్ట్ వాటిని తరిమేసేందుకు రైతులు ఈ టెక్నిక్ వాడుతూ ఉంటారు. దీన్ని ఇంగ్లీషులో స్లింగ్ షాట్ అంటారు.ఇప్పుడు ఇస్రో చంద్రుడి మీద ప్రయోగాలు చేస్తున్న చంద్రయాన్ మిషన్ కోసం ఈ స్లింగ్ షాట్ టెక్నాలజీనే వాడుతోంది. అంటే రాకెట్ ప్రయోగం జరిగిన వెంటనే చంద్రుడే లక్ష్యంగా దూసుకెళ్లటం కాకుండా ఇదిగో ఇలా భూమి చుట్టూ తిప్పి తిప్పి తిప్పి భూమి కక్ష్య దాని గురుత్వాకర్షణ శక్తి నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చేసి చంద్రుడి కక్ష్యలోకి అమాంతం వెళ్లటం అన్నమాట.మళ్లీ చంద్రుడు కక్ష్య చుట్టూ ఇలానే తిరుగుతూ చంద్రుడి ఉపరితలానికి దగ్గరగా వెళ్లటం. ఇలా చేయటం ద్వారా చాలా ఇంధనం ఆదా అవుతుంది. మామూలుగా వడిశెల లో రాయి పెట్టి కొట్టిన దానికంటే గిరగిరా తిప్పి విసిరితేనే రాయి ఎక్కువ దూరం వెళ్తుంది. ఇదే సిద్ధాంతాన్ని అచ్చంగా అమలు చేస్తున్న ఇస్రో చంద్రుడిపై ప్రయోగాలకు పెద్దగా ఖర్చు పెట్టడం లేదు. ప్రయోగం కొంచెం లేట్ అవుతుంది. బట్ పర్లేదు. ఇదే మెరుగైన పద్ధతని ఇస్రో భావిస్తోంది. అందుకే చంద్రయాన్ 3 ప్రయోగం ఈరోజు జరిగితే చంద్రుడి మీద ల్యాండర్ దిగటానికి వచ్చే నెల 24, 25 వరకూ వేచి చూడాలి. ఇలా చేయటం ద్వారా ఖర్చు బాగా తగ్గించుకుంటున్న ఇస్రో చంద్రయాన్ 3 కోసం 615 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తూ నాసా కూడా ఆశ్చర్యపోయేలా చేస్తోంది.

## తక్కువ ఖర్చుతో భారీ ప్రయోగాలు

తక్కువ ఖర్చు. ఎక్కువ లాభాలు. ఇస్రో ఇప్పుడిదే సూత్రాన్ని ఫాలో అవుతోంది. చంద్రయాన్ 3 లాంటి భారీ మిషన్‌కి ఖర్చు చేసిన మొత్తం కేవలం రూ.615 కోట్లు. కానీ అది సక్సెస్ అయితే వచ్చే లాభం మాత్రం భారీగానే ఉంటుంది. అందుకే..ఇండియా మాత్రమే కాదు. ఇప్పుడు ప్రపంచం అంతా చంద్రయాన్ 3 మిషన్‌ని ఆసక్తిగా గమనిస్తోంది. చంద్రయాన్ 2 మిషన్‌కి ఫాలోఅప్‌గా వస్తున్న చంద్రయాన్ 3 కచ్చితంగా సక్సెస్ అయింది. అంతా అనుకున్నట్టుగా జరిగి చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయితే ఇక ఇస్రోకి తిరుగుండదు. ఇప్పటికే నాసానే ఆశ్చర్యపోయే స్థాయిలో ప్రయోగాలు చేపడుతోంది. ఇక మార్స్ మిషన్‌ని కూడా విజయవంతంగా పూర్తి చేసింది. కొన్నేళ్లుగా స్పేస్ రీసెర్చ్‌లో ఇస్రో గట్టిగానే పునాది వేసుకుంటూ వచ్చింది. ఎంతలా అంటే...విదేశాలు కూడా మనల్ని నమ్మి వాళ్ల శాటిలైట్స్‌ని ఇస్రో ప్రయోగాలతో పంపేంతగా. ఓ వైపు అంతరిక్ష రంగంలోకి ప్రైవేట్ సంస్థలు ఎంట్రీ ఇచ్చి పోటీ ఇస్తున్నా..వాటిన్నింటికీ దీటుగా నిలబడుతోంది ఇస్రో. అంతే కాదు. ఇండియన్ స్పేస్ సెక్టార్ పవర్ ఏంటో చూపిస్తోంది.

2023-24 బడ్జెట్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధనలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ. 12,543 కోట్ల నిధులు కేటాయించారు. గతేడాదితో పోల్చితే ఇది కాస్త తక్కువే అయినప్పటికీ...ఆరేళ్లలో చూసుకుంటే నిధుల కేటాయింపు బాగానే పెరిగింది. అందులోనూ భవిష్యత్‌లో అత్యంత కీలకమైన గగన్‌యాన్ ప్రాజెక్ట్‌కి సిద్ధమవుతున్న తరుణంలో ఈ నిధుల కేటాయింపు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఇచ్చిన నిధులను జాగ్రత్తగా ఖర్చు చేయడం ఇస్రోకి తెలుసు. అందుకే...తక్కువ ఖర్చుతోనే భారీ ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుడుతోంది. ఏ మిషన్ చేపట్టినా దానికయ్యే ఖర్చెంత అని క్లియర్‌గా చెప్పేస్తుంది. పదేళ్ల చరిత్రే ఇందుకు నిదర్శనం. ఉన్న వనరులను ఎంత బాగా వాడుకోవాలో ఇస్రోకి తెలుసు. ఈ విషయంలో ఈ సంస్థ ఆరితేరిపోయింది. మార్స్, మూన్ ప్రాజెక్ట్‌ల కోసం ఇస్రో చేసిన ఖర్చు...క్రిష్టఫర్ నోలన్ తీసిన ఇంటర్‌స్టెల్లార్ సినిమా బడ్జెట్ కన్నా తక్కువ.



ఇండియాలోనే కీలక పరికరాలన్నీ తయారయ్యేలా కృషి చేస్తుండటం వల్ల ఆ మేరకు ఖర్చులు తగ్గుతున్నాయి. ఖర్చు తక్కువే అయినా..రెవెన్యూ మాత్రం బాగానే వస్తోంది. కేంద్రం లెక్కల ప్రకారం..2019-21 మధ్య కాలంలో చేపట్టిన ప్రాజెక్ట్‌లతో ఇస్రో రూ.288 కోట్లు సంపాదించింది. కమ్యూనికేషన్ శాటిలైట్స్‌కి డిమాండ్ పెరుగుతుండటం వల్ల ఇస్రోకి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇండియా పొటెన్షియల్ ఏంటో ప్రపంచం గమనిస్తోంది. ప్రైవేట్ సంస్థలకు పోటీనిస్తూ చరిత్రాత్మక ప్రయోగాలు చేపడుతోంది ఇస్రో.

## చంద్రయాన్ 3 లో హైదరాబాదీ సంస్థలు

2019 లో చెదిరిన కలను ఈసారి నిజం చేసి చూపాలన్న పట్టుదలతో ఈ ప్రయోగాన్ని అత్యంత ప్రతిష్టాత్మంగా తీసుకుని నిర్వహిస్తోంది. జులై 14వ తేదీన ప్రయోగం జరగనుంది. ఆగస్టు 23 లేదా 24న చంద్రుడిపై ల్యాండర్ దిగుతుంది. మొత్తం 40 రోజుల పాటు ప్రయాణించి చంద్రుడిని చేరుతుంది చంద్రయాన్-3. చంద్రయాన్-3 మిషన్ లో హైదరాబాద్ కు చెందిన సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. హైదరాబాద్ లోని ఏరోస్పేస్ అండ్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ కంపెనీలు జియోసింక్రోనస్ లాంచ్ వెహికల్ మార్క్ ఎవిఎ (ఊాఒ౦ ఓ౧-ఎవిఎ) అంతరిక్ష నౌక ల్యాండర్, రోవర్ కు సంబంధించిన భాగాల తయారీలో భాగమయ్యాయి.రామచంద్రపురంలోని శ్రీ వెంకటేశ్వర ఏరోస్పేస్ సంస్థ మార్క్-ఎవిఎ రిలీజ్ మెకానిజానికి సంబంధించిన సహ నిర్మాణ భాగాలు అందించింది. చంద్రయాన్-3 కోసం మిథాని సంస్థ క్లిష్టమైన మిశ్రమాలను సరఫరా చేసింది. ఓంఖీ టెక్నాలజీస్, అనంత టెక్నాలజీస్ సంస్థలు కూడా చంద్రయాన్-3 మిషన్ లోని కీలక భాగాలను సరఫరా చేశాయి. ప్రొపల్షన్, ఆర్బిటర్, ల్యాండర్ మాడ్యూల్స్ లో ఉపయోగించే లిథియం-అయాన్ బ్యాటరీలను రక్షించడానికి అల్యూమినియం అల్లాయ్ కేస్ ను నాగ సాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ వర్క్స్ తయారు చేసి అందించింది. మార్క్-ఎవిఎ కోర్ బేక్ ష్రౌడ్, ఒ-110 సెపరేషన్ సిస్టమ్స్, ూ-200 నాజిల్స్ ఆఫ్ ఫస్ట్- స్టేజ్ మోటార్లు, ూ-200 సెపరేషన్ సిస్టమ్స్, ఆక్సిలరీ మోటార్లు, చంద్రయాన్-3 లూనార్ మిషన్ కోసం ఇతర భాగాలు సరఫరా చేసినట్లు శ్రీ వెంకటేశ్వర ఏరోస్పేస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇస్రో మిషన్ లలో శ్రీ వెంకేటశ్వర ఏరో స్పేస్ యూనిట్ కీలక సహకారం అందించిందన్నారు. ఖూఒ౦, ఊాఒ౦, ఊాఒ౦ ఓ౧-3, ూాఒ౦ ప్రోగ్రామ్స్ కు సంబంధించి సబ్ సిస్టమ్స్ ను కూడా సరఫరా చేశారు. మెకానికల్ బ్యాటరీ స్లీవ్ లను నాగసాయి ప్రెసిషన్ ఇంజినీర్స్ సంస్థ తయారు చేసి సరఫరా చేసింది. ఎూా-ఆమోదిత ఫ్యాబ్రికేటర్ లను ఐఖీూఅ, ఎూఖీూ ఉపయోగిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. అధిక థ్రస్ట్ ను నిరోధించగల బ్యాటరీ స్లీవ్ లను తయారు చేయడానికి 3 నెలల సమయం పట్టినట్లు తెలిపారు. లిక్విడ్ ప్రొపల్షన్ వికాస్ ఇంజిన్, క్రయోజెనిక్ ఇంజిన్, ఫోర్క్ ప్రెజరైజేషన్ కోసం లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ మాడ్యూల్స్, రోల్ కంట్రోల్, పోగో కంట్రోలర్, కమాండ్ సిస్టమ్స్, స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ, శాటిలైట్ అండ్ ప్రెసిషన్ బాల్ స్క్రూల, హై సైక్లిక్ లైఫ్ వాల్వ్ లు, ఖూఒ౦, ఊాఒ౦ కోసం హైడ్రాలిక్ యాక్యుయేటర్ అసెంబ్లీలు తయారీలో బాలా నగర్ లోని టెక్నాలజీస్ కీలకంగా పని చేసింది.

# ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

విశేషం.
గురువారం రాత్రి ప్రధాని మోదీ.. ఫ్రాన్స్‌లో స్థిరపడిన ప్రవాస భారతీయలతో భేటీ అయ్యారు. చంద్రయాన్ 3 ప్రయోగంతో పాటు అనేక విషయాలను వారితో ప్రధాని చర్చించారు. చంద్రయాన్ 3 ప్రయోగానికి కౌంటింగ్ మొదలైందని.. శ్రీహరి కోట నుంచి రాకెట్ ప్రయోగించబోతున్నట్లు తెలిపారు. భారతదేశ అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఇది మైలురాయిగా నిలిస్తుందని చెప్పారు. అలాగే వచ్చే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ పరుగులు తీస్తోందని అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడిపోయిన భారతీయులకు అన్ని సదుపాయలు, భద్రత కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉక్రెయిన్, అఫ్ఘనిస్తాన్, సుడాన్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులకు రక్షణ కోసం ఎప్పటికీ ముందుంటామని హామి ఇచ్చారు. ఫ్రాన్స్‌లో యూపీఐని వినియోగించేందుకు ఆ దేశ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. భారత టూరిస్టులు యూపీఐ చెల్లింపుల ద్వారా స్వదేశ కరెన్సీలో చెల్లించవచ్చని అన్నారు. మరో విషయం ఏంటంటే ఫ్రాన్స్‌లో చదువుకునే భారతీయులకు కూడా ప్రధాని తీపి కబురు చెప్పారు. అక్కడ మాస్టర్స్ చేస్తున్న ఇండియన్ స్టూడెంట్స్‌కు 5 ఏళ్ల లాంగ్ టర్మ్ పోస్ట్ స్టడీ వీసా ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే మార్సెయిల్‌లో కొత్తగా కాన్సులేట్ ప్రారంభించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. తమిళ తత్వవేత్త అయిన తిరువళ్లువార్ విగ్రహాన్ని సైతం ఆ దేశంలో ప్రతిష్టిస్తామని? కొన్ని వారాల వ్యవధిలోని పనులన్ని పూర్తి అవుతాయని తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రధాని మోదీ ఫ్రాన్స్ నేషనల్ డే ఉత్సవాల్లో పాల్గొననున్నారు.

# జగన్ ను ఓడించడం చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు సాధ్యం కాదు

**ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి**

**తిరుపతి**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించడం చంద్రబాబుకి, అతన్ని సమర్థించే పవన్ కళ్యాణ్ కి సాధ్యపడే విషయం కాదని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ఆరవ డివిజన్ లో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించిన అనంతరం మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల కంటే ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరిన్ని మెజార్టీ స్థానాల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రజలంతా ఉవ్వీళ్లూరుతున్నారని భూమన చెప్పారు. కిందటి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీకి కొంత శాతం మేరకు ఓటింగ్ తగ్గిందని... అయితే ముఖ్యమంత్రి గా జగనన్న చేస్తున్న మంచి పనులు కారణంగా ఈసారి పట్టణ ప్రాంతాల్లో కూడా గణనీయంగా తమకు ఓటింగ్ పెరగనుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబును, పవన్ కళ్యాణ్ లను ప్రజలు పూర్తిగా మట్టుపెట్టే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. జగనన్నకు ఉన్న ప్రజాదరణ ముందు గెలవలేమన్న భయంతోనే ఓర్వలేని శక్తులన్నీ జగన్ మోహన్ రెడ్డి మీద ఇష్టమొచ్చినట్టు తమ అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆక్షేపించారు. పేదల అభ్యున్నతి కోసమే అంటూ పుట్టుకొచ్చిన అనేక రాజకీయ పార్టీలు...అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల మంచి గురించి పట్టించుకోని కారణంగా తనం అవుతూ వస్తున్నాయని, అందులో చంద్రబాబు పార్టీ మొదటి స్థానం వహిస్తుందన్నారు. అయితే జగనన్న ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజల పక్షం వహించి అనేక మంచి కార్యక్రమాలను చేపట్టిందని.. దేశం లోనే మరే ఇతర ప్రభుత్వాలు గానీ మరే పాలకులు గానీ చేయని విధంగా జగనన్న ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టారని ప్రశంసించారు. చంద్రబాబు మాత్రం ధనవంతులతో కలిసి పేదలకు కీడు తలపెడుతున్నారని భూమన ధ్వజమెత్తారు.

# శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

**తిరుపతి:**

తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కుంభారాధన, ఉక్తహోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులు, కౌతుకమూర్తులు , స్నపనమూర్తులకు బలిమూర్తులకు పవిత్రాలు సమర్పించారు. అదే విధంగా విష్వక్సేన, ద్వారపాలకులు , భాష్యకార్లు, గరుడాళ్వార్, యాగశాలలోని హోమగుండాలు , బలిపీఠం ధ్వజస్తంభం, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామివారికి పవిత్రాలు సమర్పించారు.

# మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ ఈ మహాశక్తి..

**తెదేపా కేంద్ర కార్యాలయంలో**

**సిబిఎన్ మహాశక్తి కార్యక్రమం**

**శ్రీకారం**

**పామిడి ( ప్రజా తపన )జూలై 14**

మండల పరిధిలో గజరాంపల్లి గ్రామం నందు పేద మహిళల కోసం మహిళల అభ్యున్నతి కొరకు కుట్టు శిక్షణ కార్యక్రమము నిర్వహించిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ నందు మహాశక్తి కార్యక్రమం నిర్వహించిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్.
ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకంలో మహాశక్తి ఒకటి అని మహిళల భవిష్యత్తుకి గ్యారెంటీ ఈ మహాశక్తి అని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గానికి చెందిన పీజేఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామం నందు 1000 మందికి పైగా వ్యాలీ గ్రీన్ గార్మెంట్ కుట్టి శిక్షణా కేంద్రం నందు మహిళల భవిష్యత్తుకి గ్యారెంటీ ఇస్తూ తెదేపా జెండా ఊపి మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ తెదేపా హామీల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం శుక్రవారం నాడు నారా చంద్రబాబునాయుడు మహాశక్తి



కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. భవిష్యత్తులో తెదేపా ఏమి చేయబోతుందో వివరించారు.. గజిరాంపల్లి గ్రామంలో 1000 మంది మహిళలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ నందు ఉద్యోగాలు కల్పిస్తున్నానన్నారు మహిళలు ఆదిశక్తి గా చూడాలన్నదే నారా చంద్రబాబు నాయుడు కోరిక అన్నారు. మహాశక్తి 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నీది కింద నెలకు 1500 రూపాయలు తల్లివందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలన్నారు . అలాగే దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం అన్నారు. అదేవిధంగా అన్నదాత ఈ అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు యువ గళం ఆంధ్రప్రదేశ్లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు ప్రతి నిరుద్యోగికి ఇవ్వగలం నిధి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామన్నారు. చెప్పనా బీసీలకు రక్షణ బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. సంపన్నులు గా పేదలను సంపన్నులను చేస్తాము ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు ఇంటింటికి నీరు ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కులాయి కనెక్షను ఉచితంగా ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పీజేఆర్ ట్రస్ట్ సభ్యులు పీజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నార్త్ లో అతివృష్టి... సౌత్ లో అనావృష్టి

(మొదటిపేజీ తరువాయి)



జూన్ 1 నుంచి జూలై 12 వరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 22 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఫలితంగా ఎక్కువగా దెబ్బతిన్న జిల్లాల్లో ఖమ్మం (-50.7 %), జగిత్యాల్ (-42.7 %), వరంగల్ (-39.2), నిజామాబాద్ (-38.4 %) ఉన్నాయి. గతేడాది తెలంగాణలో 395.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా.. ఈ ఏడాది జూన్ 1 నుంచి జూలై 11 వరకు 150.4 మి.మీ వర్షపాతం మాత్రమే నమోద యింది .మరోవైపు జూరాల, శ్రీశైలం, నిజాం సాగర్‌లలోకి సున్నా.. నాగార్జున సాగర్‌లోకి 4,185 క్యూసెక్కులు, ఎస్ఆర్ఎస్పికి 4981 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోలు మాత్రమే రావడంతో వానకాలం పంటల భవితవ్యంపై అనిశ్చితి ఏర్పడింది. కృష్ణా బేసిన్‌లోని ఆల్మట్టి డ్యామ్‌కు ఇప్పుడిప్పుడే ఇన్‌ఫ్లోలు చేరడంపై ఆశాజనకంగా కనిపిస్తోంది. కనీసం ఆగస్టు మొదటి వారంలోగా అయినా మంచి వర్షాలు కురిస్తే, రైతులు ఆలస్యంగానైనా నాటు సాగు చేసేందుకు ఆశలు పెట్టుకోవచ్చు. శ్రీశైలంలో ఇప్పటికి లైవ్ స్టోరేజీ 33.72 టీఎంసీలు(గతేడాది 44 టీఎంసీలు), నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో 147 టీఎంసీలు(గతేడాది 165 టీఎంసీలు) ఉన్నాయికాగా, రోజులు గడుస్తున్నా ఆశించిన రీతిలో వర్షాలు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,24,28,723 ఎకరాలకుగానూ 42,76,263 ఎకరాల్లోనే సాగు చేసేందుకు విత్తనాలు నాటినట్లు అధికారులు తెలిపారు. వీటిలో 31,88,200 ఎకరాల్లో పత్తి, దాదాపు 3 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగుకు సిద్ధం ఉంది.

# నిర్మలా సీతారామన్‌కు పార్టీలో కీలక బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడిగా కొనసాగుతున్న బండి సంజయ్‌ని మార్చి ఆయన స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇప్పటికే వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న సోము వీర్రాజును తొలగించి.. ఆయన స్థానంలో మాజీ కేంద్ర మంత్రి పురంధేశ్వరిని నియమించారు. ఇప్పుడు కొత్తగా తమిళనాడు రాష్ట్రంపై బీజేపీ హైకమాండ్ దృష్టిపెట్టినట్టు కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు అన్నామలై గురువారం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాలలో కీలక బాధ్యతలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు అప్పగించనున్నట్లు ప్రచారం సాగుతోంది.2024 లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా జాతీయ స్థాయిలో బీజేపీ అధిష్టానం పార్టీ పరంగా కీలక మార్పులు చేర్పులతో ముందుకెళ్తున్న విషయం తెలిసిందే. పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులుగా సీనియర్లను, కేంద్ర మంత్రులను నియమిస్తూ వస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో తమిళనాట తమ సత్తా చాటే దిశగా బీజేపీ వ్యూహాలకు పదును పెట్టింది.ఇప్పటికే 11 నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని పార్టీ పరంగా కార్యక్రమాలను విస్తృతం చేశారు. కానీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అన్నామలై రూపంలో కూటమికి బీటలు వారుతున్నాయనే బెంగ బీజేపీ జాతీయ అధిష్టానంలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో పరోక్షంగా ఒంటరిగా సత్తా చాటేందుకు సిద్ధం లేదా, తమ నేతృత్వంలో కూటమి అన్నట్లు అన్నామలై తీరు ఉంటోంది. దీనిని రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా, ఎన్‌డీఏలో కీలకంగా ఉన్నా అన్నాడీఎంకే తీవ్రంగా పరిగణిస్తోంది. అన్నామలైకు వ్యతిరేకంగా అన్నాడీఎంకే తరచూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ వస్తోంది. అన్నాడీఎంకే నిర్ణయాలను ఇతర మిత్రులు అనుసరిస్తున్నా, అన్నామలై రూటు సపరేటు అన్నట్లుగా ఉంటోంది. ఇది బీజేపీ జాతీయ అధిష్టానాన్ని ఇరకాటంలో పెట్టి ఉంది. ఇప్పటికే అన్నామలైకు వ్యతిరేకంగా అన్నాడీఎంకే నేతలు జాతీయ అధిష్టానానికి ఫిర్యాదులు సైతం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నికల వేళ అన్నామలై రూపంలో ఎక్కడ కూటమికి బీటలు వారుతాయో అనే బెంగ బీజేపీ పెద్దల్లో ఉన్నట్లు తెలుస్తోంది.2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే అన్నామలైను తప్పించడం మంచిదా? అన్న యోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్టు సమాచారం. అన్నామలైకు వ్యతిరేకంగా పార్టీలోనే అనేక మంది నేతలు గళం వినిపిస్తుండడాన్ని పెద్దలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అన్నామలై చురుగ్గా పనిచేస్తున్న నేపథ్యంలో ఆయన్ని తప్పించకుండా, ఆయనకుపై పోస్టులో కీలకంగా ఒకరిని నియమించే ప్రయత్నాల్లో ఉన్నట్టు సంకేతాలు వెలువడ్డాయి. ఈ వ్యవహారం గురించి చర్చించేందుకే అన్నామలైకు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఢిల్లీ వెళ్లిన అన్నామలై కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైనట్లు సంకేతాలు వెలువడ్డాయి. అన్నాడీఎంకేతో సర్దుకు పోయే విధంగా అన్నామలైకు నేతలు ఉపదేశం చేసినట్లు సమాచారం. అలాగే అన్నామలైను తప్పించడమా లేదా..? ఆయన్నే కొనసాగిస్తూ, పైస్థాయిలో మరో పదవిలో కీలక వ్యక్తిని కూర్చోబెట్టే విషయంపై సమాలోచన జరిగినట్లు బీజేపీలో చర్చ సాగుతోంది. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా కర్ణాటకకు చెందిన రవి, కో?ఇన్‌చార్జ్‌గా తెలంగాణకు చెందిన సుధాకర్‌రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షుడితోపాటు మిగిలిన వారందరినీ సమన్వయ పరుస్తూ, పార్టీపరంగా రాష్ట్రంలో ఎన్నికల వ్యవహారాలు పర్యవేక్షించే బాధ్యతలను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం తమిళనాడుకు చెందిన నిర్మల సీతారామన్ చక్కగా తమిళం మాట్లాడటమే కాకుండా, ఇక్కడి పరిస్థితులు, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన, పట్టు కలిగిన వారు కావడం ఇందుకు కలిసివచ్చే అంశం. ఈ నేపథ్యంలో ఎన్నికలు అయ్యే వరకు ఆమెను అధ్యక్ష పదవిలో కూర్చో పెట్టాలా..? లేకపోతే మరైదెనా కీలక బాధ్యతలు అప్పగించాలా..? అనే ఆలోచనలో బీజేపీ అధిష్టానం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

# గుత్తి రైల్వే జంక్షన్లో పలు రైలును ఆపాలని వినతులు

**గుత్తి ( ప్రజా తపన )**

రైల్వే జంక్షన్ నందు పలు రైళ్ల రాకపోకలు ఆపేసి, దారి మళ్లించారని గుత్తి ప్రాంతవాసులు పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు జీ యమ్ భాష, గురు ప్రసాద్, నిర్మల రెడ్డి మాట్లాడుతూ గుత్తి జంక్షన్ లో కుర్లా ఎక్స్ ప్రెస్, కర్ణాటక ఎక్సప్రెస్, నాగర్ కోయిల్ ఎక్స్ ప్రెస్ తదితర రైళ్లు గుంతకల్ నుంచి అనంతపురము పేరు మీదుగా వెళుతూ గుత్తి నుండి అనంతపురం, ధర్మవరం, హిందూపురము ఉద్యోగరీత వెళ్లాల్సిన ఉద్యోగులు రైళ్ల సదుపాయం లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అని పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య కు మొరపెట్టుకున్నారు. అనంతరం ఎంపీ తలారి రంగయ్య స్పందిస్తూ వెంటనే డిఆర్ఎం వెంకట్రామిరెడ్డి తో మాట్లాడి గుత్తిమీదుగా వెళ్లవలసిన రైళ్ల రాకపోకల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ తలారి రంగయ్య కు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫారుక్, మసీద్ కమిటీ సభ్యులు నబి రసూల్, రైల్వే ఉద్యోగులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో భర్తకు పిల్లలు పుట్టాలని కూతుళ్లనే బలి పెట్టింది

**రెండో భర్త అత్యాచారంతో**

**కూతుళ్లకు సంతానం**

**ఏలూరు**

రెండో భర్తకు సంతానం కలగాలని కన్న కూతుళ్లనే అతడి వద్దకు బలవంతంగా పంపి పిల్లలు పుట్టేలాగ చేసిందో కసాయి తల్లి. ఆమెతోపాటు ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆమె రెండో భర్తపై దిశ పోలీసులు కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు. ఏలూరులోని వట్లూరు పంచాయతీకి చెందిన ఓ వివాహిత (38) కు ఇద్దరు కుమార్తెలు. ఆమె కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంది. భర్త అనారోగ్యంతో 2007లో మరణించాడు. తరువాత పుట్టా సతీష్ పవన్ కుమార్ (43)ను వివాహం చేసుకుంది. పిల్లలిద్దరినీ విశాఖపట్నంలోని తన పుట్టింటికి పంపించేసింది. ఆమెకు సంతానం కలగదని భావించిన సతీష్ కుమార్ మరో మహిళ ద్వారా సంతానం పొందుతానని చెప్పడంతో ఆమె తన ఇద్దరు కుమార్తెలు ఈడుకొచ్చారని, వారి ద్వారా సంతానం పొందాలని సూచించింది. పుట్టింటి వద్ద ఉన్న ఇద్దరు కుమా ర్తెలను తీసుకొచ్చింది. పెద్ద కుమార్తె 8వ తరగతి చదువుతున్న సమయంలో కన్న తల్లి ఆమెను సతీష్ కుమార్ వద్దకు పంపించింది. ఆ చిన్నారి ప్రతిఘటిం చినా వారిద్దరూ కలిసి చావబాదారు. ఆమె గర్భం దాల్చడంతో చదువు ఆగి, అందరికీ తెలిసిపోతుందని భయపడి అబార్షన్ చేయించారు. చివరకు పదో తరగతిలోకి రావడంతో మరోసారి ఆ విద్యార్థినిని గర్భవతిని చేశారు. 2021 జూన్ 3న పాప జన్మించింది. అయితే మగ బిడ్డ కావాలని సతీష్ చెప్పడంతో ఈసారి తన రెండో కుమార్తె (16)ను పంపింది. ఆమె కూడా గర్భం దాల్చ డంతో ఇంటిలోనే డెలివరీ చేశారు. ప్రాణం లేని మగశిశువు పుట్టడంతో ఆ బిడ్డను కాలువలో పడవేశారు. ఇటీవల సతీష్ కు, ఆమెకు గొడవలు రావడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లి పోలీస్ స్టేషన్లో వేధింపుల కేసు పెట్టింది. దీంతో పోలీసులు కౌన్సెలింగ్కు పిలిచారు. ఆ తర్వాత సతీష్ అతని వద్ద ఉన్న తన భార్య కూతుళ్లిద్దరినీ తీసుకుని వచ్చాడు. అక్కడ ఆమె లేకపోవడంతో కుమార్తె లిద్దరినీ శారీరకంగా, మానసికంగా హింసించాడు. విషయం మేనమాకు తెలి సి. బుధవారం ఏలూరు చేరుకుని ఆడపిల్లలిద్దరినీ తీసుకుని దిశ పోలీస్ స్టేష నక్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో దిశ పోలీసులు పుట్టా సతీష్ తోపాటు ఆమెపై పోక్సో కేసు, అత్యాచారం కేసులను నమోదు చేశారు. ఇద్దరినీ అదుపు లోకి తీసుకుని విచారణ చేపట్టగా ఈ ఘోరం వెలుగుచూసింది. ప్రస్తుతం పెద్ద కుమార్తె మూడో నెల గర్భిణిఅని పోలీసులు గుర్తించారు.

## తాగుబోతు భర్తను హతమార్చిన భార్య సహకరించిన భర్త తల్లిదండ్రులు

**కోనసీమ**
అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంకలో దారుణ హత్య జరిగింది. భర్త ఇసుకపట్ల రామకృష్ణ (34) ను భార్య సత్య నారాయణమ్మ చెంబుతో అతి దారుణంగా కొట్టి చంపేసింది. రోజూ తాగొచ్చి భార్యను, తల్లిదండ్రులను కొట్టడంతో విసుగుచెంది చెంబుతో తలపై బలంగా కొట్టడంతో చనిపోయాడని స్థానికులు చెబుతున్నారు. భార్యకు మృతుడి తల్లిదండ్రులు సహకరించారు. నిందితురాలు సత్య నారాయణమ్మ, మృతుని తల్లిదండ్రులు పోలీసుల అదుపులో వున్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**కడప**
కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కానా పల్లె ఎస్సీ కాలనీలో దారుణ హత్య జరిగింది. ఇంటి పై భాగంలో పడుకుని ఉన్న బాబు అనే వ్యక్తిని గుర్తు తెలియను వ్యక్తులు గొంతు కోసి చంపారు. శుక్రవారం ఉదయం ఎంత సేపటికి కిందికి రాకపోవడంతో భార్య పైకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో భర్త పడివుండడం గమనించింది. పక్కింటి పై భాగంలో నుంచి దుండగులు వెళ్ళినప్పుడు రక్తపు మరకలు పడ్డాయి. సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు.

## బీజేపీ నేత తిరుపతి రెడ్డి అదృశ్యం

**జనగామ**
బీజేపీ నాయకుడు తిరుపతి రెడ్డి అదృశ్యం కావడం కలకలం రేపింది. భూ వివాదంతో అల్వాల్ లో కొందరు కిడ్నాప్ చేశారని తిరుపతి రెడ్డి భార్య సుజాత పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భూమిని అక్రమంగా కబ్జా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫేక్ డాక్యుమెంట్ తో రిజిస్ట్రేషన్ చేసుకున్న కొంతమంది తప్పుడు రిజిస్ట్రేషన్లపై తిరుపతి రెడ్డి కోర్టులో కేసులు వేసారని సమాచారం.

## పోలీసుల కమ్యూనిటీ కాంటక్ట్ ప్రోగ్రాం

**మంచిర్యాల**
లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డు కొత్త ప్లాట్లలో రామగుండం సీపీ రేమా రాజేశ్వరి (ఐపీఎస్) ఆదేశాల మేరకు వేకువ జామున సీఐ కృష్ణారెడ్డి నేతృత్వంలో లక్షెట్టిపేట పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు,కాలనీలో ఉన్న ఇండ్లలో క్షున్నంగా పరిశీలించారు. సుమారు 20బైక్లు, 3 ఆటోలు, 1 టాటా ఏసీ వాహనాన్ని స్వాదీనం చేసుకుని వాటి పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాలను అదుపు చేయాలన్న ఉద్దేశంతో పోలీసులు ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మంచి ప్రవర్తనతో మెలగాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టివేత

**ఏలూరు**
పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు 216జాతీయ రహదారిపై పోలీస్ రెవెన్యూ శాఖల అధికారుల సంయుక్త తనిఖీల్లో భాగంగా 250 కింటాలు పిడిఎస్ రైస్ తో వెళ్తున్న లారీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు మొగల్తూరు పోలీసులు కృష్ణా జిల్లా పామర్రు నుండి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కోర్టుకు అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు లారీ యజమానులపై కేసులు నమోదు చేశారు.

## పోర్టు కార్మికులకు కొల్లు రవీంద్ర సంఘీభావం

**గాజువాక**
మాజీ మంత్రి ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, అదానీ గంగవరం పోర్టు కార్మికులకు సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారా వ్యాపారం చేస్తున్నారా అని విమర్శించారు. గంగపుత్రులను రోడ్డును పడేస్తే ఊరుకునేది లేదు అని అదాని యాజమాన్యాన్ని హెచ్చరించారు. గంగపుత్రులు వారి హక్కులని అడిగారు కానీ అదాని ఆస్తులను అడగలేదు కదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దుర్గమ్మను దర్శించుకున్న పురంధేశ్వరి



**విజయవాడ**
ఇంద్రకీలాద్రి అమ్మవారిని బిజెపి ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం దర్శించుకున్నారు. ఆమె సకుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వేదపండితులు దంపతులకు వేదాశీర్వచనం చేసారు. తరువాత ఆలయ అధికారులు, పండితులు అమ్మవారి ప్రసాదం అందించారు.

# రైతును చంపేసిన టమాటా ధర

**తిరుపతి, జూలై 14 :**

మదనపల్లెలో రైతును దారుణంగా హత్య చేశారు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు. టమాటా పంటపై వచ్చిన భారీగా ఆదాయం రావటంతో ఆయనపై కొందరు కన్నేసినట్లు తెలుస్తోంది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.రైతుకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు... ఇలా అనేక సంఘటనలు చూశాం..! చూస్తూనే ఉన్నాం. పెట్టిన పెట్టుబడి రాక...ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న రైతులను చాలా మందిని చూశాం. అయితే గత కొంత కాలంగా దేశవ్యాప్తంగా టమాటకు భారీ డిమాండ్ పెరిగింది. ఏకంగా కిలో ధర 150 రూపాయలకు చేరిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక టమాటలకు ఏపీలోని మదనపల్లె ఎంతో ఫేమస్...! ఈ ప్రాంతంలో కొన్ని వేల ఎకరాల్లో పంటను సాగు చేస్తుంటారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా చేయగా... భారీగా డిమాండ్ పెరగటంతో రైతులకు పెద్ద ఎత్తున లాభం దక్కింది. లక్ష రూపాయల ఆదాయం వారి దరికి చేరింది. కట్ చేస్తే... ఈ ఆదాయమే ఓ రైతు ప్రాణాన్ని బలి తీసుకుంది. వచ్చిన డబ్బులపై కన్నేసిన కొందరు వ్యక్తులు... ఆ రైతును అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలో వెలుగు చూసింది.మదనపల్లి - బోడిమల్లదిన్న గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి టమాటా పంట పండించి మార్కెట్లో అమ్ముతూ ఉంటాడు. టమాటా రేటు భారీగా పెరగడంతో గత 20 రోజుల్లోనే 30 లక్షల రూపాయల రాబడి వచ్చింది. డబ్బు కోసం ఆయనని హత్య చేయాలని కొందరు వ్యక్తుల కన్ను ఆయన మీద పడింది. బైక్ పై వస్తుండగా అడ్డగించిన దుండగులు... నోట్లో గుడ్డలు కుక్కి కాళ్ళు చేతులు కట్టేసి హత్య చేశారు. అయితే ఈ మర్డర్ తెలిసినవారి పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. పలువురు వ్యాపార వేత్తల మీద కూడా అనుమానం వ్యక్కం చేస్తున్నారు. 30 లక్షలు రావాల్సిన అమౌంట్ బిల్లులు మృతదేహం వద్ద లభ్యమయ్యాయి. ఈ వివరాలే ఈ కేసులో కీలకంగా మారనున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక ఆధారాలను లభ్యం చేసుకున్నారు. డాగ్ స్వాడ్ తో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. దర్యాప్తు టీమ్ ఏర్పాటు చేయటంతో పాటు.... నిందితులను పట్టుకోవటంపై దృష్టి పెట్టారు.

# వేగంగా ఎయిర్ పోర్టు విస్తరణ అడుగులు

**హైదరాబాద్, జూలై 14:**

మెట్రో రెండో విడత విస్తరణ లో భాగం గా ఇప్పటికే రాయదుర్గం శంషాబాద్ రూట్ లైన్ క్లియర్ అయి శంఖుస్థాపన కూడా జరిగింది. వేగంగా పనులు కూడా చక చక నడుస్తున్నాయి. నిర్మాణం కి సంబందించి బిడ్స్ ప్రాసెసింగ్ కూడా స్టార్ట్ అయింది.మూడేళ్లలో ఈ రూట్ లో మెట్రో పనులు పూర్తి చేసి అందుబాటులోకి రావాలి అని ప్రభుత్వము భావిస్తుంది. మెట్రో బిడ్స్ ప్రాసెసింగ్ లో ముందు అడుగు పడింది. తెలంగాణ సర్కారు కొత్తగా ప్రతిపాదించిన ఎయిర్ పోర్ట్ మెట్రో ప్రాజెక్ట్ కు రెండు కీలక సంస్థలు బిడ్స్ దాఖలు చేశాయి. ఇందులో ఇప్పటికే హైదరాబాద్ లో మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ ఎన్ సి సి కూడా బిడ్స్ దాఖలు చేసింది. రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు 31 కిలోమీటర్ల మెట్రో ప్రాజెక్ట్ కు ప్రభుత్వం టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్, సేకరణ , నిర్మాణం (ఈపీసి) పద్ధతి లో ఈ ప్రాజెక్ట్ కోసం టెండర్లు పిలిచారు. ప్రాజెక్ట్ వ్యయం 5 688 కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. పోటీలో ఉన్న రెండు సంస్థలు తమకున్న సామర్థ్యాలను వెల్లడిస్తూ భారీ స్థాయిలో వివరాలు సమర్పించామని?వీటిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటానికి పది రోజుల వరకు సమయం పట్టవచ్చు అని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ ఏ ఎం ఎల్ ) వెల్లడించింది. రెండు సంస్థలు బ్యాంకు గ్యారంటీ ద్వారా ఒక్కొక్కటి 29 కోట్ల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాయని తెలిపారు. సాంకేతిక నిపుణలతో కూడిన జనరల్ కన్సల్టెంట్స్ సైస్ట్రా టీం అన్ని విషయాలు మదింపు చేసి హెచ్ ఏ ఎం ఎల్ కు నివేదిక ఇస్తే?ఈ సంస్థ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. సాంకేతికంగా అర్హత సాధించిన కంపెనీల ఆర్థిక బిడ్స్ ఓపెన్ చేసి తుది బిడ్డర్ ను ఎంపిక చేస్తారు. ఎల్ అండ్ టి కు ఇప్పటికే మెట్రో ప్రాజెక్ట్ ల నిర్వహణ , నిర్మాణంలో అనుభవం ఉండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ఎన్ సి సి తొలిసారి ఈ రేస్ లో నిలిచినట్లు చెపుతున్నారు.

# ఇక ఆర్టిఫిషియల్ యాంకర్...

**హైదరాబాద్, జూలై 14:**

వార్తలు చదువుతున్నది" అని చెబుతుంటే మన ముందు తరం వాళ్లు చెవులు రిక్కించి మరీ రేడియో ఆన్ చేసుకుని న్యూస్ వినే వాళ్లు. టీవీ వచ్చాక అందరూ వార్తలు చూడడం మొదలు పెట్టారు. ఆ తరవాత టెక్నాలజీ మారుతూ వచ్చింది. న్యూస్ ఛానల్స్ పెరిగాయి. జర్నలిజం అప్‌డేట్ అయింది. న్యూస్ ప్రజంటేషన్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. వార్తలకు అదనపు హంగులు జోడించడం ట్రెండ్ అయింది. మరి ట్రెండ్ ఎప్పుడూ ఒక్కటే ఉండదుగా. అప్‌డేట్ అవుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే అందరినీ ఆశ్చర్యపరిచే ట్రెండ్ ఇప్పుడు మొదలైంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన యాంకర్‌లతో వార్తలు చదివిస్తున్నాయి న్యూస్ ఛానల్స్. ప్రపంచంలోనే తొలిసారి చైనాలో 2018 ఫిబ్రవరిలో జిన్హూ అనే న్యూస్ ఏజెన్సీ తొలి ఏఐ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. అందరూ ఇది చూసి నివ్వెరపోయారు. ఇప్పుడిదే టెక్నాలజీతో ఇండియాలోని న్యూస్ ఛానల్స్ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యాంకర్‌లను తెరపైకి తీసుకొస్తున్నాయి. వాటితో వార్తలు చదివిస్తున్నాయి. భారత్‌లో ఒడిశా టీవీ



ఇటీవలే లిసా పేరిట ఏఐ ఏనిఇష్ట్రనీతిని ప్రవేశపెట్టింది. ఒరియాతో పాటు ఇంగ్లీష్‌లోనూ ఈ యాంకర్ వార్తల్ని గడగడా చదివేస్తోంది. ఆమె ఏఐ తయారు చేసిన యాంకర్ అంటే ఎవరూ నమ్మలేరు. అంత మాయ చేసేసింది టెక్నాలజీ. చాలా సహజంగా వార్తల్ని చదివేసింది. చీరకట్టు, బొట్టుతో కట్టి పడేసింది. ఒరియా, ఇంగ్లీష్ మాత్రమే కాదు. అతి త్వరలోనే మరి కొన్ని భాషల్లోనూ ఈ ఏఐ యాంకర్ వార్తలు చదివేస్తుందని ఒడిశా టీవీ వెల్లడించింది. అంతకు ముందు ఓ హిందీ న్యూస్ ఛానల్ కూడా ఏఐ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. కన్నడలోనూ ఓ న్యూస్ ఛానల్ సౌందర్య పేరిట ఏఐ యాంకర్‌తో వార్తలు చదివిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో కువైట్ న్యూస్ పేరుతో ఓ ఏఐ యాంకర్‌ని పరిచయం చేసింది. అంతకు ముందు మార్చి నెలలో చైనాకు చెందిన పీపుల్స్ డెయిలీ ఛానల్ రెన్ పేరుతో ఓ యాంకర్‌ని తెరపైకి తీసుకొచ్చింది. ఆడియెన్స్‌తో ఇంటరాక్ట్ అవడం ఈ యాంకర్ స్పెషాల్టీ. నిజానికి...డెవలపర్స్ కి ఇలా యాంకర్‌లని క్రియేట్ చేయడం చాలా సులువైన పనే అంటున్నారు ఎక్స్‌పర్ట్‌లు. వీటితో లాభమేంటంటే...24 గంటల పాటు రెస్ట్ లేకుండా వీటితో వార్తలు చదివించొచ్చు. పైగా మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో. మరో హైలైట్ ఏంటంటే..ఓ సారి తప్పు చదివితే దాన్ని కరెక్ట్ చేసుకుని ఇంకెప్పుడూ అలా చదవకుండా ప్రోగ్రామింగ్ చేసుకోవచ్చు. అయితే...ఈ ఏఐ యాంకర్‌ల వల్ల అసలు యాంకర్ల ఉద్యోగాలకు ఎసరు తప్పదేమో అన్న ఆందోళన మొదలైంది. ఇప్పటికే కొన్ని ఇండస్ట్రీల్లో మనుషులకు బదులుగా టెక్నాలజీయే అన్ని పనులు చక్కబెడుతోంది. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, గూగుల్ లాంటి బడా కంపెనీలు ఏఐ వచ్చాక కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. ఈ ఏడాది అమెరికాలో జరిగిన లేఆఫ్‌లకు 5% వరకూ ఏఐ కారణంగా ఉంది. అలా అని అప్‌డేటెడ్‌గా లేకుంటే మార్కెట్‌లో అవుట్‌డేట్ అవుతాం కదా అని బదులిస్తున్నాయి ఆయా సంస్థలు. మొత్తానికి ప్రస్తుతానికి యాంకర్ల ట్రెండ్ మాత్రం గట్టిగానే నడుస్తోంది.

# నాలుగు వర్షాలకే పల్లెటూర్లో రోడ్లన్నీ అస్థవ్యస్థం

**ములుగు**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం నుండి చిన్నబోనపల్లి గ్రామం లోపల నుండి ఐలాపురం వేల్లే దారిలో సుమారుగా 15 గ్రామాలు ఉంటాయి. వీరి బాధలు వర్ణనాతీతం. ఒక్కొక్క గ్రామం లో సుమారుగా 500 పై చిలుకు ఓటర్లు ఉంటారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రయనానికి అనుగుణంగా రోడ్లు లేక పోవడం, త్రాగు నీటి కొరత,విద్యకు అనుగుణంగా పాఠశాలలు లేక పోవడం, విద్యుత్ సరిగా లేక పోవడంతో పంటలు సరిగా పండక రైతులు నిరాశ్రయులు అవుతున్నారు. ఎలక్షన్స్ సమిపిస్తునందున వచ్చే నాయకులను సమస్యలపై నిలదీస్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ళ కొక సారి జరిగే మేడారం సమ్మక్క-సారాలమ్మ అమ్మవార్ల జాతరకు భక్తులు కూడా ఆయా గ్రామాల నుండి వచ్చి షాపెల్లి, కొండాయి మీదుగా మట్టి రొడ్ల వెంట ప్రయాణం చేస్తారు. ఈ రోడ్ల వెంట పోవాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగారు తెలంగాణలో అభివృద్ధికి నోచుకోని ఆయా గ్రామాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శించిన పాపాన పోలేదు. ఆయా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించిన కూడా వాటిని దొడ్డిదారిన మల్లించి నాసిరకం పనులతో కాంట్రాక్టర్లు దండిగా సొమ్ము చేసుకుంటు అధికారులకు తప్పుడు లెక్కలు సమర్పించి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**నాగర్ కర్నూల్**
అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో నేడు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, తదితర అభివృద్ధి పనులు చూసే పార్టీలోకి వచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏమీ అభివృద్ధి చేయలేదని, పార్టీలో నాయకుల వైఖరి నచ్చక పార్టీలోకి వస్తున్నారని, రైతులకు మూడు గంటల కరెంటు చాలనడం, రైతులకు అన్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టిందని, రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత విద్యుత్ ని సీఎం కేసీఆర్ గారు అందిస్తూ వారికి తోడుగా ఉంటున్నారని, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే ఆ కుటుంబానికి సహకారంగా రూ. ఐదు లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, తిరుపతి యాదవ్, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, జగన్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం లో దళితుడి ధర్నా

**ఏలూరు**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ సచివాలయం 2 ఆవరణలో పాలపర్తి కోటేశ్వరరావు అనే దళితుడు బైటాయించి ధర్నాకు దిగాడు. తనకు చెందిన 2 ఎకరాల భూమిని మండల వైసీపీ అధ్యక్షుడు కర్రీ ఏసుబాబు అతని అనుచరులు ఆక్రమించుకున్నరని ఆరోపించాడు. ఆ రెండెకరాల భూమి తనకే చెందుతుందని కోర్టు ఉత్తర్వులు ఉన్నా, న్న సమస్య ను ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసాడు. దళితుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నిస్తున్నాడు.

## వీఆర్ఏ ఆత్మహత్య

**చిత్తూరు**
చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం రాత్రి వీఆర్ఏ గోవిందప్ప ఉరి వేసుకున్నాడు. గోవిందప్ప ఓఎల్ కొత్తూరు వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తూ రాత్రి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వీఆర్ఏ గోవిందప్ప ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది

## బాలిక కిడ్నాప్ కలకలం

**నంద్యాల**
నంద్యాలలో నాలుగో తరగతి బాలికను కిడ్నాప్ చేసేందుకు దుండగులు ప్రయత్నించారు. బాలికను కిడ్నాప్ చేసేందుకు మత్తు మందు ఇవ్వడంతో బాలి స్పృహ తప్పింది. వెంటనే స్పృహలోకి రావడంతో కేకలు వేసింది. దాంతో దుండగులు భయంతో బాలికను వదిలి వెళ్లిపోయారు. నంద్యాల జిల్లా సిరివెళ్ల లో ఘటన జరిగింది.

## కాంగ్రెస్ అందోళన

**ఆదిలాబాద్**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సీఎం కేసీఆర్ , ఎమ్మెల్యే జోగురామన్న ల దిష్టి బోమ్మలను ఉరితీశారు కాంగ్రెస్ నాయకులు. సినిమారోడ్డు లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న. దిష్టిబోమ్మలని హోర్డింగ్ కు ఉరితీశారు... ఉచిత విద్యుత్ ఇవ్వడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు... సర్కారు తీరును నిరశిస్తూ దిష్టి బోమ్మలను దగ్ధం చేశారు.. నిన్న ఆదిలాబాద్ లో రేవంత్ రెడ్డి దిష్టిబోమ్మను ఉరివేసివేలాడ దీశారు... ఈ రోజు దానికి ప్రతిగా సీఎం , కేసీఆర్, ఎమ్మెల్యే రామన్న దిష్టిబోమ్మలను ఉరి వేసి వేలాడదీశారు. ... ఎమ్మెల్యే రామన్న కు కాంగ్రెస్ నాయకుడు సాజిద్ ఖాన్ హెచ్చరికలు జారీ చేశారు... రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో బిఆర్ ఎస్ నాయకులకు బుద్ధి చెబుతామన్నారు..

## బీజేపీ నేత సుహాసినీ రెడ్డి అందోళన

**ఇచ్చోడ**
అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో కనీస మౌలికవసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ముందు జాతీయ రహదారిపై బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి బైఠాయించారు. సుహాసిని రెడ్డి, బీజేపీ కార్యకర్తలను అదుపులో తీసుకునే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో విద్యార్థినులకు కనీసం స్నానం చేయటానికి నీరు లేదని, సరైన మరుగుదొడ్లు లేక ఆరు బయట విద్యార్థినులు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఉందని సుహాసిని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినుల తల్లితండ్రులు కోరడంతో రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సుహాసిని రెడ్డి సందర్శించిన క్రమంలో దారుణమైన పరిస్థితితులను ఎదుర్కుంటున్నామని సుహాసిని రెడ్డి దృష్టికి విద్యార్థినులు తీసుకవచ్చారు.

# జోరు పెంచిన ఏపీసీసీ


**విజయవాడ, జూలై 14 :**

ఏపీలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తెచ్చేందుకు ఆ పార్టీ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర విభజన తర్వాత అధ్యక్షులు మారినా పార్టీ పరిస్థితి మాత్రం మెరుగు పడలేదు. కర్ణాటకలో గెలుపుతో ఏపీలో కూడా శక్తి పుంజుకోడానికి ఆ పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఏపీలో దాదాపుగా కనుమరుగైన కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపే ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ఏపీసీసీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన మౌన సత్యాగ్రహం కార్యక్రమం విజయవంతం కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ లో పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిన కాంగ్రెస్ పార్టీకి సత్యాగ్రహ కార్యక్రమం ఒక విధంగా ఊపిరి అందించింది. 2024 జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్ని సెమీ ఫైనల్స్‌గా ఆపార్టీ భావిస్తోంది. కర్ణాటక గెలుపుతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నాయకత్వం ఆదేశించింది. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కర్ణాటక ఇచ్చిన విజయంతో మిగిలిన రాష్ట్రాలలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికలు రచిస్తోంది. నాలుగు రాష్ట్రాల్లో ఓటర్లు కాంగ్రెస్ పక్షాన ఉంటే మాత్రం 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే బీజేపీకి ప్రధాన ప్రత్యర్థి అవుతుందని అంచనా వేస్తున్నారు. యూపీఏ భాగస్వామ్య పక్షాలు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో పని చేయడానికి ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉండదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతోనే రాహుల్ గాంధీకి కూడా బీజేపీని వ్యతిరేకించే రాజకీయాల పక్షాలకు నాయకత్వం వహించే అవకాశాలు దక్కుతాయని భావిస్తున్నారు. ఈ అంశాలు అన్నీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ? విజయం సాధించడానికి కాంగ్రెస్ అధిష్టానం తన సర్వ శక్తులూ ఒడ్డి పోరాడుతోంది. కాంగ్రెస్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే పరిస్థితులు కనబడకపోయినా.. అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన, ఏపీ ప్రధాన కార్యాలయంలో సందడి మొదలైంది. వారంలో నాలుగు రోజులు ఆంధ్రరత్న భవన్ లోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ఎప్పుడూ సమావేశాలు, సమీక్షలూ నిర్వహిస్తూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. మరో మూడు రోజులు రాష్ట్ర పర్యటనల్లో భాగంగా జిల్లాల్లో పర్యటిస్తున్నారు?. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని ప్రయత్నిస్తున్నారు. 2014 రాష్ట్ర విభజన తరువాత దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ కు ఎదురుగాలి వీచింది. అప్పటి వరకు కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కనీసం కార్పొరేటర్ సీటు గెలవడం కూడా కష్టంగా మారింది. కార్యకర్తలు లేక, నేతలు రాక కొన్ని సంవత్సరాలు ఆంధ్రరత్న భవన్ వెలవెల బోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్ ను గాడిన పెట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. తన అనుభవంతో గ్రూపు రాజకీయాలను సమన్వయం చేసుకుంటూ పార్టీలో జవ సత్వాలు నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రరత్న భవన్ లోనే మకాం వేసి కార్యకర్తలకు తాను అండగా ఉంటానని సంకేతాలు పంపుతున్నారు. విజయవాడ కేంద్రంగా రాష్ట్ర కాంగ్రెస్‌కు శస్త్ర చికిత్స చేసి మరలా పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉండే ప్రత్యేక సంస్కృతి భిన్నంగా గ్రూపుల్ని కట్టడి చేయడంలో అధిష్టానం కూడా గిడుగు రుద్రరాజుకు భరోసా ఇచ్చింది. పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సహాయ, సహకారాలు అందిస్తోంది. ఒకప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉంటూ ప్రస్తుతానికి కొంత దూరమైన మైనార్టీలు, ఎస్సీలు, బీసీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు. బీజేపీ యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని భావిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పెద్దల ఆధ్వర్యంలో 13 జిల్లాల మైనార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు. యూసీసీలో అభ్యంతరకరమైన అన్ని అంశాలపై చర్చించారు. ఎస్సీ, బీసీ నేతలతో కూడా నిరంతరం మంతనాలు జరుపుతూ పాత కేడర్ ను మరలా సొంత గూటికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందరినీ కలుపుకుపోవడం ద్వారా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బోణీ కొట్టాలని ప్రయత్నం చేస్తోంది

# వైసీపీ గూటికి వంగవీటి ఆశాలత

**విజయవాడ, జూలై 14 :**

వంగవీటి మోహన రంగా తనయురాలి పొలిటికల్ ఎంట్రీకి తెరవెనుక ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు రంగా కుమార్తెను తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. వంగవీటి రంగా వారసురాలు పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు విజయవాడలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆమె ఏ పార్టీ నుంచి రాజకీయాల్లో ప్రవేశిస్తారనే విషయంలో స్పష్టత లేకపోయినా రంగా కుమార్తెను తెరపైకి తీసుకురావాలని సన్నిహితులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడిగా ఉన్నరంగా ప్రత్యర్థుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రంగాను రాజకీయ ప్రత్యర్థులు దారుణంగా హత్య చేయడం 80వ దశకం చివరిలో ఏపీ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. టీడీపీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రంగా హత్య ప్రధాన కారణం అయ్యింది. మూడున్నర దశాబ్దాల తర్వాత కూడా రంగా ప్రభావం ఏపీలోని కోస్తా జిల్లాల్లో గణనీయంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా తమ వర్గానికి ఓ ఐకానిక్‌గా భావిస్తుంటారు. ఇతర సామాజిక వర్గాల్లో కూడా రంగా అభిమానులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. రంగా హత్య తర్వాత ఆయన భార్య రత్నకుమారి కూడా ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత రంగా కుమారుడు వంగవీటి రాధాను చిన్న



వయసులోనే ఎమ్మెల్యేగా గెలిపించారు. 2004లో వంగవీటి రాధా పిన్న వయసులోనే శాసనసభ్యుడు అయ్యాడు. 2009 నుంచి రాధా వైఫల్యాలు ఎదుర్కొంటున్నారు. 2009లో వైఎస్ వారించినా వినకుండా చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014లో వైఎస్సార్సీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019కు ముందు టీడీపీలో చేరారు. ప్రస్తుతం రాధా టీడీపీలోకొనసాగుతున్నారు. వంగవీటిరంగా కుమార్తె ఆశాలత పేరు ఇటీవలి కాలంలో బెజవాడ రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. రంగా కుమార్తె ఆశను రాజకీయాల్లోకి తీసుకు వచ్చేందుకు సన్నిహితులు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రంగా కుమారుడు రాధా రాజకీయాల్లోనే ఉన్నా ఆయన లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేస్తుంటారు. అత్యంత సన్నిహితులతో తప్ప పెద్దగా ఎవరితోను కలవరు. రాజకీయంగా చిన్న వయసులోనే వచ్చిన అవకాశాలను నిలుపుకోలేక పోయారనే భావన ఉంది. 2018లో వంగవీటి రాధా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో వైసీపీ నేతలు సర్దిచెప్పే ప్రయత్నాలు చేసినా ఆయన ఎవరి మాట వినకుండా టీడీపీలో చేరిపోయారు. గత ఎన్నికల్లో అనూహ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చింది. 2009, 2019 ఎన్నికల్లో ఆయన గెలిచే అవకాశాలు ఉన్నా దుందుడుకుతనంతో రాజకీయ జీవితాన్ని కోల్పోయారు. దాదాపు నాలుగేళ్లుగా ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. మళ్లీ ఎప్పుడు యాక్టివ్ అవుతారనేది ఎవరికి తెలీదు. రంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో మాత్రమే రాధా పబ్లిక్‌లో కనిపిస్తున్నారు. టీడీపీ కార్యక్రమాల్లో కూడా ఆయన కనిపించరు. మరో వైపు వంగవీటిరంగా రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి ఆయన కుమార్తెను 2024 ఎన్నికల్లో తెరపైకి తీసుకురావాలని సన్నిహితులు ప్రయత్నిస్తున్నారు. రంగా కుటుంబానికి రాజకీయంగా గట్టిపట్టు ఉన్నవిజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నుంచి ఆమెను బరిలోకి దింపే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. ఆమెతరపున మేనమామ ప్రయత్నాలు చేస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. అన్ని అనుకూలిస్తే విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం నుంచి వైసీపీ తరపున వంగవీటి ఆశను బరిలోకి దింపేందుకు కసరత్తు చేస్తున్నారు. వంగవీటి కుమార్తె పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమైతే వైసీపీ కూడా స్వాగతించడానికి అవకాశాలుఉన్నాయి. విజయవాడతో పాటు గోదావరి జిల్లాల్లో కాపు సామాజిక వర్గాన్ని ఆకట్టుకోడానికి రంగా వారసత్వం ఆ పార్టీకి ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ ప్రయత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో చూడాలి.

# నేడు పిఆర్ కళాశాలలో నానో టెక్నాలజీపై సెమినార్

**కాకినాడ, జూలై 14**

కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ కళాశాలలో నానో టెక్నాలజీ, బయో మెడికల్ అప్లికేషన్స్పై శనివారం జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివి తిరుపణ్యం తెలిపారు. ఈ సందర్భంగా తిరుపణ్యం కళాశాలలోని ఆయన చాంబర్లో ఈ సెమినార్కు సంబంధించి వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నోవెల్ మెటీరియల్స్, నానో టెక్నాలజీ, బయో మెడికల్ అప్లికేషన్స్పై ఈ సెమినార్ నిర్వహిస్తామని ఈ సెమినార్కు సుమారు 500 మంది వరకు హాజరవుతారని ఈ సెమినార్లో రీసెర్స్ స్కాలర్స్ , పీజీలకు ట్రిపుల్ ఐటీ పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ జి భగవన్నారాయణ వివరిస్తారన్నారు. ఈ సెమినార్లో ఆయన ప్రసంగం వారిని పరిశోధన వైపు మళ్ళించేలా మూడు విభాలుగా బోధిస్తారని చెప్పారు. ఈ సెమినార్కు ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ సహకారం నిర్వహిస్తున్నామని, స్థానికంగా అలుమ్ని, వాకర్స్ అసోసియేషన్లు సహకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అక్కు విసి, రిజిస్ట్రర్లను కూడా ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపణ్యం వెల్లడించారు. ఈ సమావేశంలో కెమిస్ట్రీ హెచ్‌ఓడి డాక్టర్ డి చెన్నారావు, ఫిజిక్స్ హెచ్‌ఓడి యు కృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# నదిలో కొట్టుకుపోయిన స్కూల్

**లక్నో, జూలై 14:**

గత కొద్దిరోజులుగా ఉత్తర భారతంలో వానలు దంచికొడుతున్న సంగతి తెలసిందే. ఉత్తర?ప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో వరదలు సంభవిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ధాటికి ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపుర్?ఖేరీలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నది ఒడ్డున ఉన్న పలు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామస్థులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ నేపథ్యంలో లఖింపూర్ ఖేరీ జిల్లా ఫూల్‌బెహార్ బ్లాక్‌లోని అహిరానా గ్రామంలోని ఓ ప్రాథమిక పాఠశాల గురువారం శారదా నదిలోకి కొట్టుకుపోయింది. అందరూ చూస్తుండగా 27 సెకన్ల వ్యవధితలో పాఠశాల కొట్టుకుపోయింది. పాఠశాలతోపాటు అదే గ్రామంలోని మరో రెండు ఇళ్లు కూడా నదిలోకి కొట్టుకుపోయాయి. నేపాల్‌లోని కొండ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గత వారం రోజుల నుంచి శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కేవలం వారం రోజుల్లోనే దాదాపు డజను ఇళ్లు, గుడిసెలు, వేల ఎకరాల పంటలు వర్షార్పితమయ్యాయి. ఈమేరకు మంగళవారం ఖేరీ డీఎం మహేంద్ర బహదూర్ సింగ్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఖేరీ డీఎం మహేంద్ర బహదూర్ సింగ్ మంగళవారం ముంపుకు గురైన గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. రెండు రోజుల క్రితం డీఎం మహేంద్ర ఆదేశించినా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు ఆరోపించారు. శారదా నది ఉధృతి వల్ల గత ఐదేళ్లలో సుమారు 200 ఇళ్లు నదిలో కొట్టుకుపోయాయని తెలిపారు.

# ప్రమాదం... ప్రయాణం

**ఖమ్మం, జూలై 14:**

దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధిగాంచి.. తెలుగువారి అత్యంత ఇష్టమైన పుణ్యక్షేత్రంగా భావించే భద్రాచలానికి వెళ్లాలంటే గోదావరి నదిని దాటాల్సి ఉంటుంది. గోదావరి పైన ఇప్పుడున్న బ్రిడ్జ్ సరిగ్గా నేటికీ 58 ఏళ్లు పూర్తిచేసుకుంది. 1964 ముందు భద్రాచలం వెళ్లాలంటే గోదావరి నదిలో నాటు పడవల ద్వారా దాటి వెళ్ళాలి. పడవలో ఆ రామచంద్రుడి దర్శనానికి వెళ్లేవారు ప్రజలు. ప్రతిఏటా వరద ఉధృతి పెరుగుతుండడం తో నాటు పడవలు మునిగిపోయి అనేక మంది ప్రాణాలు కోల్పోయే వారు. ప్రజల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రభుత్వం ఇక్కడ వంతెన నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. సరిగ్గా 58 ఏళ్ల క్రితం ఇదే రోజు భద్రాచలానికి కొత్త బ్రిడ్జి ప్రారంభమైంది. 13 జులై 1964న అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ వచ్చి ఇక్కడ బ్రిడ్జి ప్రారంభించారు. ఈ బ్రిడ్జ్ కు సరిగ్గా నేటికీ 58 ఏళ్ళు పూర్తి అయింది. అయితే గత ఏడాది లో కురిసిన వర్షాలకు భద్రాచలం వద్ద రికార్డు స్థాయిలో ప్రవాహం కొనసాగింది. ఆ సమయంలో ఈ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేశారు. వరద ప్రవాహం చూసినవారు బ్రిడ్జి ఉంటుందా పోతుందా అన్న అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. 50 ఏళ్లు దాటడంతో బ్రిడ్జ్ నాణ్యత పై కూడా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడక్కడ రోడ్డు గుత్తలు పడడం, క్రాక్స్ రావడంతో కొత్త బ్రిడ్జి



అవసరాన్ని గుర్తించి జఖం హయాంలో కొత్త బ్రిడ్జి కు శంకుస్థాపన చేశారు. అయితే ఏళ్లు గడుస్తున్నా కానీ కొత్త బ్రిడ్జ్ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. అది ఎప్పుడు పూర్తవుతుందా అని భద్రాచలం ప్రజలే కాకుండా భద్రాచలానికి వచ్చే భక్తులు కూడా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆ బ్రిడ్జి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కంపెనీ నత్తనడకన పనులు చేస్తుండడంతో ఇప్పట్లో ఆ బ్రిడ్జి పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. పాత బ్రిడ్జి కట్టినప్పుడు భద్రాచలంలో కనీసం 100 వాహనాలు కూడా లేవు.. కానీ ఇప్పుడు ఆ బ్రిడ్జి పైన ప్రతిరోజు 3000 నుంచి 5000 వరకు వాహనాలు ప్రయాణిస్తున్నాయని ఒక అంచనాకు అధికారులు వచ్చారు. గత ఏడాది కురిసిన వర్షాలు లాగే ఇంకొక వర్షం వస్తే కనుక పాత బ్రిడ్జి కు మరింత ఒత్తిడి తగిలే అవకాశం ఉంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త కాంట్రాక్టర్ కు ఇచ్చి బ్రిడ్జిని తొందరగా పూర్తి చేయాలని భద్రాచలం వసూలు కోరుతున్నారు.

# ఉగ్రవాదుల అడ్డాగా హైదరాబాద్

**హైదరాబాద్, జూలై 14 :**

శంలో ఎక్కడ ఉగ్రవాద జాడలు కనిపించినా టక్కున వినిపించే పేరు హైదరాబాద్.. గతంలో ఎక్కడ పేలుళ్లు జరిగినా హైదరాబాదులో దాని మూలాలు బయటపడేవి.. కానీ తెలంగాణ వచ్చాక అలాంటి అపవాదిని హైదరాబాద్ తుడిచి వేసుకుంది.. కానీ గడిచిన 2 సంవత్సరాలుగా హైదరాబాద్ పేరు మరొకసారి టెర్రర్ హబ్‌గా వినిపిస్తోంది. అవును, గడిచిన రెండు సంవత్సరాలుగా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు ఎస్పెషల్లీ హైదరాబాద్‌పైన ఫోకస్ చేయడం తీవ్ర కలకలం రేపుతుంది.. బతుకు తెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చిన చాలామంది ఇతర రాష్ట్రాల టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్స్‌కు చెందిన సింఫతీసర్స్‌కు హైదరాబాద్ అడ్డాగా మారిందని అపవాదు మరోసారి వస్తోంది.. రెండు నెలల్లో దాదాపు మధ్యప్రదేశ్ గుజరాత్ చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హైదరాబాద్‌లో రైడ్ చేసి కొంతమంది హట్‌కి చెందిన టెర్రరిస్టును అరెస్ట్ చేసి తీసుకెళ్లారు? వీళ్లు పేలుళ్ళే లక్ష్యంగా మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించి ఇతర మతాల కు సంబంధించిన బోధనలు చేస్తూ పేలుళ్లకు పాల్పడాలన్న అనుమానంతో వీరందరినీ అరెస్ట్ చేశారుగతంలో లుంబినీ, గోకుల్ చాట్ జంట పేలుళ్ల పాటు దిల్సుక్నగర్‌లో జరిగిన ట్విన్ బ్లాస్టలు హైదరాబాదులో వందలాది అమాయకుల ప్రాణాలను బలికున్నాయి. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం ,ఆ తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరిట హైదరాబాద్లో ఉన్న ఇన్ఫార్మర్ల వ్యవస్థతో పాటుగా ఇక్కడున్న టెర్రర్ నెట్వర్క్‌ని పూర్తిగా



తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ తుడసివేసింది. ఆ తర్వాత కొద్ది రోజులకు సోషల్ మీడియా వేదిక ఐసిస్ కారణంగా ప్రభావితం అవుతున్నటువంటి కొంతమంది యువకులను గుర్తించి అరెస్ట్ కూడా చేసింది. ఐసిస్‌లోకి వెళ్లకుండా ముంబై వరకు వెళ్లి ఎయిర్పోర్ట్ దగ్గరే చాలామందిని ఆపిన సందర్భాలు కూడా చూశాం. కానీ తాజాగా మరొకసారి హైదరాబాద్ ఉగ్రవాదుల షెల్టర్ జోన్‌గా మారిందన్న బలమైన వాదన వినిపిస్తోంది. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పోలీసులు డైరెక్ట్ గా ఇక్కడ దాడులు నిర్వహించడం తీవ్ర కలకలం రేపింది.. తాజాగా ఇండియన్ ముజాహిద్‌కి చెందిన ఒబెర్‌కు 10 ఏళ్ల జైలు శిక్ష పడడంతో మరొకసారి హైదరాబాద్ పేరు ప్రముఖంగా వినిపించింది.. హైదరాబాద్‌తో పాటు మెట్రో నగరాలైన బెంగళూర్ కోల్కత్త అస్సాం తో పాటు అనేక రాష్ట్రాల్లో ఢిల్లీ ముంబై కేంద్రంగా బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారన్న అభియోగాల కింద కోర్ట్ శిక్ష విధించింది.. దీంతో హైదరాబాద్ పేరు మరొకసారి ప్రముఖంగా వినిపించింది. ఈ నేపథ్యంలో టెక్నాలజీతో పాటు హ్యూమన్ ఇంటెలిజెన్స్‌ని నమ్ముకొని హైదరాబాదులో ఉన్న రాడికల్ వ్యవస్థని హైదరాబాద్లో ఉన్న ఇన్ఫార్మర్ల వ్యవస్థని హైదరాబాద్లో ఉన్న టెర్రర్ మూలాలని ఇప్పటికైనా తెలంగాణ పోలీసులు పసిగట్టి హైదరాబాద్ పేరును కాపాడుతారని ఆశిద్దాం.

# గంజాయి స్మగ్లింగ్ వెనుక బైక్ చోరీల కథ..!

**విశాఖపట్టణం, జూలై 14 :**

అల్లూరి జిల్లా మాడుగుల కొత్తపల్లి జలపాతం వద్ద కొంతమంది యువకులు టూరిస్టుల మాదిరిగా అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పోలీసులు ఆపి ప్రశ్నించేసరికి నీళ్లు నమిలారు. చెక్ చేస్తే గంజాయి ఏజెన్సీ నుంచి కొనుగోలు చేసి ఇతర జిల్లాల్లో అమ్మకాలు చేస్తున్న బ్యాచ్ అది. కేసు నమోదు చేసిన మాడుగుల పోలీసులు.. వారిని ఇంటరాగేషన్ చేశారు. తప్పును ఒప్పుకునే సరికి.. బాబ్జి, బత్తుల సాయికిరణ్ లను అరెస్టు చేసి కటకటాల వెనక్కు నెట్టారు. గతేడాది ఏప్రిల్ 24న ఇది జరిగింది. గంజాయి కేసులో కూపి లాగిన పోలీసులకు దిమ్మతిరిగే వాస్తవం వెలుగులోకి వచ్చింది. నెల్లూరు, గుడివాడ ప్రాంతాలకు చెందిన షేక్ బాబ్జి, సాయికిరణ్.. బైక్ దొంగలు. వాళ్లకు సయ్యద్, సాయిరాం అనే మరో ఇద్దరి సహకారం. వీళ్లు వేర్వేరు జిల్లాల్లో బైక్లను చోరీలు చేస్తుంటారు. వీళ్లకు అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరంకు చెందిన శివ, జి మాడుగుల మండలం చిన్నబంధ వీధికి చెందిన చంటి పరిచయమయ్యారు. వీరి పరిచయం కాస్త బైక్ చోరీల దగ్గర నుంచి గంజాయి స్మగ్లింగ్ వరకు చేరింది. ఎలా అంటే.. బైకులు చోరీలు చేస్తున్న బాబ్జి, సాయికిరణ్‌లు గంజాయి రుచి చూసారు. అనుకున్నదే తడవుగా అల్లూరు ఏజెన్సీకి వాలిపోయి.. శివ, చంటిలతో చేతులు కలిపారు. అప్పటికే గంజాయి వ్యాపారంలో ఆరితేరిపోయిన శివ, చంటి.. సాయికిరణ్, బాబ్జిలకు గంజాయి సప్లై చేయడం ప్రారంభించారు. ఇదే సమయంలో.. గంజాయి కోసం డబ్బులకు బదులుగా.. చోరీ చేసిన విలువైన బైకులను ఆఫర్ చేశారు బాబ్జి, సాయికిరణ్. దీంతో.. ఆ బైక్లను అమ్మడం ప్రారంభించాడు శివ. ఆ తర్వాత ఈ కేసులో సాయిరాం, సయ్యద్ అనే మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. అప్పటికే గంజాయి కేసులో పట్టుబడిన బాబ్జి, సాయికిరణ్‌లు.. పోలీసుల విచారణలో కీలక విషయాలు బయటపెట్టారు. తాము బైకు చోరీ దొంగలమని చెప్పుకొచ్చారు. మరి ఈ గంజాయి వ్యవహారం ఏంట్రా అనే ప్రశ్నించేసరికి.. ఈ వస్తు మార్పిడి విధానంలో గంజాయి సప్లై వ్యవహారం గుట్టు విప్పారు. అరెస్ట్ అయిన సమయంలో పోలీసుల ఇంటరాగేషన్లో శివ,చంటి పేర్లను చెప్పుకొచ్చారు. ఇద్దరు అరెస్ట్ అయిన కొంతకాలానికి.. అదే కేతులో చిన్నబంధ వీధికి చెందిన చంటిని కూడా పోలీసులు పట్టుకున్నారు. మరి బైకులన్నీ ఏమయ్యాయి అంటే.. అవన్నీ వంశీ దగ్గరే ఉన్నాయని చెప్పుకొచ్చాడు చంటి. ఈ కేసులో పరారీలో ఉన్న శివ అలియాస్ వంశీ కోసం పోలీసులు గాలిస్తూనే ఉన్నారు. పోనీ దొంగలించిన బైకులు ఎక్కడైనా ఉంటాయా అనే దాని పైన పోలీసులు ఆరా తీశారు. కానీ ఎక్కడ ఆచూకీ లభించలేదు. చివరకు మాడుగుల తహసీల్దారు కార్యాలయం కూడలిలో వంశి వస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు మాటువేసి.. పట్టుకున్నారు. అతన్ని పట్టుకునే విచారించేసరికి ఈ బైక్ల గోప్యం గుట్టు బయటపడింది. బాబ్జి బత్తుల సాయికిరణ్‌ల నుంచి.. గంజాయి వస్తు మార్పిడి విధానంలో బైకులను తీసుకున్న.. తాను వాటిని సరైన రికార్డులు లేకపోవడంతో కొండ కోనల్లో దాచిపెట్టినట్టు చెప్పుకొచ్చాడు. ఒడిస్సాలోని సిమిలిగూడలో అన్నిటినీ ఒకేసారి స్క్రాప్ దుకాణానికి అమ్మాయిలని ప్లాన్ చేసినట్టు చెప్పుకొచ్చాడు. వంశీని పట్టుకున్న తర్వాత ఎంటరాగేషన్ చేసిన.. బైకులు దాచిపెట్టిన ప్రాంతాలపై ఆరా తీశారు. అన్నవరం కొండ కోనల్లో.. దాచిపెట్టిన బైక్లను గుర్తించగలిగారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 బైకులను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 12 బైకులను స్వాధీనం చేసుకున్న జిమాడుగుల పోలీసులు.. ఎస్పి తుహిన్ సిన్హా దృష్టికి తీసుకెళ్లారు. ఆ బైకులన్నీ వెరిఫై చేసేసరికి.. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాతో పాటు.. ప్రకాశం కృష్ణా జిల్లాల్లో చోరీకి గురైనట్టు ఫిర్యాదులు కూడా. 12 బైకుల్లో 10 బైకుల చోరీ ఎఫ్ఐఆర్‌లు కూడా ఆయా జిల్లాల్లో నమోదయ్యాయి. మరో రెండు బైకులు.. చోరీకి గురైనట్టు ఎక్కడా.. నమోదు కాలేదని అన్నారు అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా. కేసును అత్యంత చాకచకంగా ఛేదించిన జి మాడుగుల సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్ఐ మచ్చ రాజుతో పాటు సిబ్బందిని అభినందించారు ఎస్పి. ఇదీ.. వస్తు మార్పిడి విధానంలో ఈ గంజాయి, బైక్ చోరీల వ్యవహారం..! ఎక్కడో గంజాయి కేసుకూపి లాగితే.. ఈ బైకు చోరీల దొంకంతా కదిలింది. నిజంగా ఈ నిందితులను ట్రాక్ చేసిన పోలీసులకు సెల్యూట్ చేయాల్సిందే..!

# మెడికల్ కౌన్సిల్ ఎన్నిక కోసం కసరత్తు

**హైదరాబాద్, జూలై 14:**

మెడికల్ కౌన్సిల్ టెక్నికల్ సమస్యలు డాక్టర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్? కోసం అవస్థలు పడుతున్నారు. ఈనెల 20 వరకు రిజిస్ట్రేషన్?, రెన్యువల్స్? ఉన్నోళ్లే ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులుగా టీఎస్? కౌన్సిల్ ఇప్పటికే ప్రకటించింది. దీంతో తమ ఓటును కోల్పోతామని చాలామంది డాక్టర్లు ఆందోళనకు గురి కావాల్సిన పరిస్థితి ఉన్నది. ఇటీవల ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ?చేసుకోవచ్చని మంత్రి హరీశ్ రావు ఓ పోర్టల్‌ను ప్రారంభించినప్పటికీ అది వర్క్ చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. చేసేదేమీలేక చాలామంది డాక్టర్లు రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్? కోసం కోఠిలోని కౌన్సిల్‌లో క్యూ కట్టాల్సిన పరిస్థితి దాపురించింది. ఎంబీబీఎస్? పూర్తిచేసినోళ్లు కౌన్సిల్‌లో ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత.. ప్రతి ఐదేళ్లకు ఓ సారి రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల అర్హులకు కౌన్సిల్ ఇచ్చిన గడువు కేవలం వారం రోజులు మాత్రమే ఉండటంతో ఇప్పుడు డాక్టర్లంతా ఆందోళన చెందుతున్నారు. ఆన్?లైన్? పనిచేయకపోవడంతో అడ్రస్? అప్డేట్స్, ఈ మెయిల్, ఫోన్ నెంబర్ సవరణలు చేసేందుకు వీలుండదు. దీనివల్ల ఆన్?లైన్ ?ఓటింగ్‌లో పాల్గొనే చాన్స్? ఉండదు. ఇక సరైన అడ్రస్ ?లేకపోతే పోస్టల్ బ్యాలెట్ విధానానికి కౌన్సిల్ అంగీకరించదు. దీంతో ఓట్లు మిస్ ?అయ్యే అవకాశం ఉన్నది. ప్రస్తుతం కౌన్సిల్‌కు ప్రతి రోజు ఐదారు వందల మంది వస్తుండగా, సగటున 100 మంది కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్?, రెన్యువల్స్? చేయలేకపోతున్నట్లు స్వయంగా కౌన్సిల్ అధికారులే అంటున్నారు. దీంతో చాలామంది ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉన్నదని సీనియర్ డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు. త్వరలో జరగబోయే టీఎస్ ?మెడికల్ కౌన్సిల్ ఎన్నికలకు డాక్టర్లు సిద్ధమవుతున్నారు. ఈసారి కాంపిటీషన్? భారీగా ఉండనుంది. సాధారణ ఎన్నికల తరహాలో ఎలక్షన్లు జరిగే చాన్స్? ఉన్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు మద్దతు కోసం రిజిస్ట్రేషన్ ?డాక్టర్లను సంప్రదిస్తున్నారు. సుప్రీంకోర్టు సైతం ఆగస్టు 16 లోపు కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. దీంతో అధికారులు, డాక్టర్లు ఎన్నికలకు రెడీ అవుతున్నారు. షెడ్యూల్ విడుదలకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్‌లో 25 పోస్టులు ఉన్నాయి. వీటిలో 12 పోస్టులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. మిగతా 13 పోస్టులకు ఎన్నికలు జరగనున్నాయి. వీటి కోసం దాదాపు రెండు నుంచి మూడు వందల మంది డాక్టర్లు పోటీలో ఉంటారు. ఎంబీబీఎస్? పూర్తి చేసి కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ ?పొందిన ఎవరైనా పోటీ చేయొచ్చు. ఒక్కో డాక్టర్ 13 మందికి ఓట్లు వేయొచ్చు. టాప్? 13 అభ్యర్థులను సెలెక్ట్ చేస్తారు.

# కృష్ణా బేసిన్ లోకి చేరుతున్న వరద నీరు

**నల్గోండ, జూలై 14:**

ప్రమాదంలో పడిన కృష్ణ బేసిన్ కాస్త ఊపిరి పీల్చుకునే సమయం వచ్చింది. ఈ సీజన్ లో మొదటిసారిగా బుధవారం కృష్ణా బేసిన్ లోని ఆలమట్టి, తుంగభద్రలోకి నీటి ప్రవాహం మొదలైంది. ఆలమట్టిలోకి 19,172 క్యూసెక్కులు, తుంగభద్రలోకి 17,383 క్యూసెక్కుల ప్రవాహం వచ్చింది. గోదావరి బేసిన్‌లో ప్రధాన గోదావరికి ప్రవాహం లేకపోయినప్పటికీ.. ప్రాణహిత నుంచి మొదటిసారి లక్షా 23 వేల 800 క్యూసెక్కుల ప్రవాహం వచ్చింది. 10,590 క్యూసెక్కుల నీటిని కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మీ పంప్ హౌస్ ద్వారా ఎత్తిపోయగా.. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు ఎత్తి లక్షా 18 వేల 670 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. లక్ష్మీ పంప్ హౌస్ వద్ద 10 రోజులుగా జలాల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. పది పైపులతో జలాలు గ్రావిటీతో ఎత్తిపోయగా.. నేరుగా అన్నారం సరస్వతీ బ్యారేజీకి చేరుతున్నాయి. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులలో నీటి నిల్వ సామర్థ్యం 779.15 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 285 టీఎంసీలు ఉన్నాయి. నిండటానికి మరో 494 టీఎంసీలు అవసరం. మరోవైపు పాలేరు రిజర్వాయర్ పరిధిలో తాగునీటి అవసరాల కోసం ఐదు రోజుల పాటు ప్రతిరోజూ 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలమట్టి ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 21.08 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 19,172 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 561 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.43 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. ఇన్



ఫ్లో లేదు.. 50 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. జూరాల ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 6.22 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. ఇన్ ఫ్లో లేదు కానీ 1238 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. తుంగభద్ర ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 100.86 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 6.89 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 17,383 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 347 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 33.72 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 126 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 126 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. నాగార్జు సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 147.46 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 4185 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 6288 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. పులిచింతల ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 22.92 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. లేకున్నా 5083 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. సింగూరు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 18.17టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 790 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 405 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 17.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.96 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 61 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. శ్రీరామ సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 90.31 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 22.08 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 4901 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 986 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. దిగువ మానేరు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 24.0 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.44 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 250 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 226 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. కడెం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 7.60 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.61 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 1906 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా.. 89 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.78 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. 8829 టీఎంసీల ఇన్ ఫ్లో ఉండగా. 3404 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది.

# పట్టపగలు కౌలు రైతు హత్య

**వరుసకు తాత అయిన వ్యక్తిని నరికిన మనవడు**

**కత్తితో సహా పోలీస్ స్టేషన్లో లొంగుబాటు**

**మృతుడు గురజాడ వాసిగా గుర్తింపు**

**ఉయ్యూరు**

పాత కక్షలు నేపథ్యంలో కౌలు రైతు హత్యకు గురైన దుర్ఘటన ఉయ్యూరు పట్టణం బైపాస్ రోడ్ లో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది ఉయ్యూరు పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన జంపాన జ్ఞానేశ్వర్ గౌడ్ (47)పట్టణ పరిధిలో బైపాస్ రోడ్ లో ఉన్న ఓ రైతుకు చెందిన పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు .
ఈ క్రమంలో ఉయ్యూరు పట్టణానికి చెందిన మైనర్ బాలుడు తండ్రి ఆ పొలం పక్కనే కౌలు భూమి సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో వారి ఇరువురు మధ్య గత కొన్నాళ్లుగా వివాదం జరుగుతుంది ఈ నేపథ్యంలో పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకునేందుకు వచ్చిన జ్ఞానేశ్వర్ గౌడ్ ను అదును చూసి మాటువేసి బాలుడు, జ్ఞానేశ్వర్ గౌడ్ తెచ్చిన కత్తితోనే అతనిని మెడ పై నరికి హత్యకు పాల్పడ్డాడు మైనర్ బాలుడు కావడంతో వెంటనే ఉయ్యూరు పట్టణ పోలీస్ స్టేషన్కు కత్తితో సహా వెళ్లి లొంగిపోయాడని పట్టణ ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు.

# రామంజనేయరెడ్డి అరెస్టు అక్రమం

**కడప**

మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సోదరుడు రామాంజనేయ రెడ్డి పై వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడంతో రాజకీయం రగులుకుంది. ఆయన సోదరుడు కుమారుడు రాజేష్ రెడ్డి మాట్లాడుతూ భూ స్థల వివాదంలో సెటిల్మెంట్ జరిగినప్పుడు రామ్మోహన్ రెడ్డి అస్వస్థతకు గురై చనిపోయాడని, రామాంజనేయరెడ్డి కి ఎటువంటి సంబంధం లేకపోయినా రాజకీయం పులిమి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రోద్బలంతో ఓ పత్రికలో వచ్చిన కథనం ప్రకారం కేసు నమోదు చేయటం ఘోరమైన చర్య అని రాజేష్ రెడ్డి ధ్వజమెత్తాడు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలు, రామాంజనేయరెడ్డిని కేసులో ఇరికించారని రాజేష్ రెడ్డి అన్నాడు. చనిపోయిన రామ్మో హన్ రెడ్డి సోదరి శాంతమ్మ రామాంజ నేయ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తెలిపిన పోలీసులు రామాంజనేయరెడ్డి పై కేసు నమోదు చేశారని రాజేష్ రెడ్డి మండిపడ్డారు.

# డివిజన్ల వారీగా వెదర్ రిపోర్ట్...

**హైదరాబాద్, జూలై 14:**

వాతావరణ సమాచారం అనగానే జోన్ల వారీగా వచ్చేది. ఓ జోన్ లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయో అంచనా కొద్దీ అధికారులు వివరాలు వెల్లడించేవారు. అయితే ఇప్పుడు డివిజన్ల వారీగా వేర్వేరుగా వాతావరణ సమాచారం అందించేలా కొత్త వ్యవస్థ రూపుదిద్దుకుంటోంది. భారత వాతావరణ కేంద్రంతో కలిసి జీహెచ్ఎంసీ ఈ ఒక్క వ్యవస్థకు రూపకల్పన చేస్తోంది. ఆరు జోన్ల పరిధిలో 150 డివిజన్లకు (వార్డులు) వేర్వేరుగా వాతావరణ సమాచారం అందనుంది. ఇందుకోసం హైదరాబాద్ వాతావరణ సాఖ, జీహెచ్ఎంసీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాడార్ వ్యవస్థలో నగరంలోని డివిజన్ల పటాలను చేర్చుతున్నారు. దీంతో వర్షాలు, ఎండలు, చలి, ఈదురుగాలులు, ఉరుములు, పిడుగులు వంటి వాతావరణ సమాచారాన్ని మరింత కచ్చితత్వంతో తెలుసుకోవడం సాధ్యం అవుతుందని దాంతో సహాయక చర్యలను వేగంగా తీసుకునే వీలు ఉంటుందని జీహెచ్ఎంసీ విపత్తు స్పందన దళం వెల్లడించింది. బేగంపేట వాతావరణ శాఖ కార్యాలయలో రాడార్లు ఉంటాయి. వాటి ద్వారా ప్రస్తుతం మూడు రకాల వాతావరణ సమాచారం అందుతోంది. చుట్టూ 250 కిలోమీటర్ల దూరాన్ని జల్లెడ పట్టే రాడార్ ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తానికి జిల్లాల వారీగా వాతావరణ సమాచారం అందుతోంది. మరో వ్యవస్థ ద్వారా 100 కిలోమీటర్ల పరిధిలో, ఇంకో వ్యవస్థ ద్వారా 25 కిలో మీటర్ల పరిధిలో వాతావరణ సమాచారం అందుతోంది. 25 కిలోమీటర్ల దూరాన్ని పరిశీలించే రాడార్ ద్వారా ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలోని 6 జోన్లు, షాద్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాలు, మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లాలోని కొంత భాగానికి సంబంధించిన వాతావరణ సమాచారం వెల్లడించే వారు అధికారులు. ఇదే 25 కిలో మీటర్ల రాడార్ లో జీహెచ్ఎంసీలోని 150 డివిజన్ల పటాలు చేర్చి, వార్డుల వారీగా సమాచారాన్ని తీసుకోవాలని ఈవీడీఎం విభాగం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి సూచించారు. ఈ మేరకు వాతావరణ శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. ఐఐటీ హైదరాబాద్, హెచ్ఎండీఏ, టీఎస్డీపీఎస్, ఇతర సంస్థలతో కలిసి గర కాంటూర్ స్థాయిలు, ఎంత వర్షం పడితే ఏయే ప్రాంతాలు మునుగుతాయి, వరద ప్రవాహ మార్గం, ఆయా ప్రాంతాల్లోని చెరువులు, నాలాల సామర్థ్యం ఎంత అనే అన్ని రకాల వివరాలతో కూడిన 3డి సమాచారంతో సాఫ్ట్ వేర్ తయారు అవుతోంది. ఇందుకు రూ. 50 కోట్లు ఖర్చు అవుతున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. కొత్త వ్యవస్థ పూర్తిగా నగర యంత్రాంగం ఆధ్వర్యంలో పని చేస్తుంది. గతంలో వాతావరణ శాఖ రాడార్లు పని చేయక సమస్యలు వచ్చేవి. కాబట్టి హైదరాబాద్ కు ప్రత్యేక వ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మొబైల్ కంట్రోల్ రూమ్ వెహికల్ నెల రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రజలకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ అప్ డేట్లు కచ్చితంగా తెలుసుకోవచ్చని హర్షిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించారు

**పెద్దపల్లి**

జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సంధర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి యుఎస్ఎ లో ప్రవాస భారతీయుడు మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తే 24 గంటల కరెంటు ఇవ్వగలుగుతారని అడిగిన ప్రశ్నకు బదులుగా, తెలంగాణలో కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నుండి 9 సంవత్సరాలలో కరెంట్ సప్లై పై 60 వేల కోట్ల అప్పులు చేసి రైతులకు ఈరోజు వరకు కూడా 24 గంటల కరెంటు ఎక్కడ కూడా రావడం లేదని రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బీఆర్ ఎస్ నాయకులు ఎగురుతున్నారని, రైతులకు 24 గంటల 3 ఫేజ్ కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటలకు త్రీ ఫేస్ కరెంట్ పోతే పొద్దున వస్తుందని, రైతులకు ఇచ్చే కరెంట్ 8 గంటల నుండి 10 గంటల కన్నా ఎక్కువ రావడం లేదన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎక్కడ కూడా వడ్ల కట్టింగ్ చేయలేదన్నారు. తడిచిన, రంగు మారిన, మొలకచ్చిన, ఒక్క గింజ తరుగు లేకుండా ఆ రోజు ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన కరెంటు ఇస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల రామూర్తి గారు, భుష్ణవేన సురేష్ గౌడ్,కడర్ల శ్రీనివాస్, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిల్లా మల్లయ్య, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండి సర్వర్ పాషా, కొమ్మ శ్రీనివాస్, కరెంగుల రమేష్, బొంకురి అవినాష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మేకల పోచాలు, ఆర్కుటి సంతోష్, గన్నమనేని తిరుపతి రావు, చెవుల తిరుపతి, దేవరకొండ రాజు, నూగిల్లా విరేశం, అంగడి కుమార్, తూముల మహేష్, బొంకురి నర్సయ్య, తమ్మడబోయిన శ్రీనివాస్, సోనాయి టెంకమ్ శివ, తదితరులు పాల్గొన్నారు.


# జనసేన ట్రాప్ లో వైసీపీ



**ఏలూరు, జూలై 14:**

వలంటీర్లు సేకరించే డేటాతో ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుంది'అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ఒక్క ఆరోపణ ఏపీలో రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఒక్కమాట లక్షల మంటలకు దారి తీసింది. అప్పటి వరకు ఉన్న రాజకీయ ముఖచిత్రం ఈ వ్యాఖ్యలతో చేంజ్ అయిపోయింది. వైసీపీ వర్సెస్ జనసేనగా మారిపోయింది. నాలుగు రోజులుగా ఈ దుమారం తీవ్రమవుతుందే కానీ ఎక్కడా తగ్గడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ విశ్లేషకులకు సైతం అంతుచిక్కడం లేదు. ఈ రాజకీయ పోరును చూస్తుంటే పవన్ ట్రాప్‌లో వైసీపీ పడిందా?, వైసీపీ ట్రాప్‌లో పవన్ కల్యాణ్ పడ్డారా?, అసలు ఏపీ రాజకీయాల్లో ఎవరు ఎవరి ట్రాప్‌లో పడ్డారు అనేదానిపైనే చర్చ జరుగుతుంది. జగన్ ట్రాప్‌లో పవన్ కల్యాణ్ పడ్డారా లేక పవన్ కల్యాణ్ ట్రాప్‌లో జగన్ పడ్డారా అనేది ఎంత వరకు వాస్తవమో తెలియదు కానీ వలంటీర్ల వ్యవస్థపై గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుండడం మాత్రం వాస్తవం అనే చెప్పాలి. ఇప్పటి వరకు వలంటీర్ ఇంటికి రావడం వివరాలు తెలుసుకోవడం..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం వరకే తెలుసు కానీ రాష్ట్రవ్యాప్తంగా ఇంతలా చర్చకు దారి తీసిన సందర్భాలు లేవు. కానీ పవన్ కల్యాణ్ ఒక్కమాటతో ఇప్పుడు వలంటీర్లు రాజకీయ కేంద్ర బిందువుగా మారిపోయారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా వైసీపీ ఎంతో మంచి జరుగుతుందని చెప్తుంటే పవన్ కల్యాణ్ మాత్రం చెడు జరుగుతుందని ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉన్నారు. రూ.5 వేలు జీతం తీసుకుంటూ వలంటీర్లు ఎంతో సేవ చేస్తున్నారని వారంతా గొప్ప మానవతావాదులని వైసీపీ చెప్తుంటే...అసలు వలంటీర్ వ్యవస్థ వెనుక ఉన్న పొలిటికల్ లోగుట్టును..ఎన్నికల స్ట్రాటజీని పవన్ కల్యాణ్ బట్టబయలు చేశారు. దీంతో పవన్ కల్యాణ్ ట్రాప్‌లో వైసీపీ పడినట్లేనని రాజకీయ విశ్లేషకులు సైతం చెప్తున్నారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. దౌర్జన్యంతో కూడిన క్రిమినల్ రాచరికం రాజ్యమేలుతుంది. దీనికి ప్రైవేటు ఆర్మీ వాలంటీర్లే కారణం. వలంటీర్లు ప్రజల నుంచి డేటా సేకరిస్తున్నారు. ఆ డేటాను సంఘ విద్రోహ శక్తులకు వెళ్తోంది. ఫలితంగా ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతుంది.' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏలూరు సభలో ఆరోపించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ భగ్గుమంది. ఏకంగా మంత్రులు, వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ పవన్ కల్యాణ్‌పై విమర్శల దాడి చేశారు. చివరకు కోర్టులో కేసులు వేశారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయితే దళిత వలంటీరు కాళ్లు కడిగారు. అయినా వర్కౌట్ కాలేదు. ఏం చేసినా పవన్ కల్యాణ్ మాత్రం తగ్గేదే లే అంటున్నారు. ఇక వలంటీర్లు అయితే రోడ్డు పైకి వచ్చి నిరసనలు చేపట్టారు. దిష్టిబొమ్మదగ్ధం చేశారు. అక్కడితో ఆగిపోలేదు పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం వరకు వెళ్లారు. పవన్ కల్యాణ్ మాదిరిగా తాము ఏ ఇంట్లో ఒంటరి మహిళలు ఉన్నారు. ఎవరికి పెళ్లిళ్లు కాలేదని ఎంక్వైరీ చేయడం లేదని వైసీపీ కౌంటర్ ఇచ్చింది. అంతేకాదు పవన్ కల్యాణ్‌ను చూస్తే ఆడపిల్లలు సైతం పరారైపోతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. అయినప్పటికీ పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గలేదు. మరింత దూకుడు పెంచారు. వైసీపీ ప్రభుత్వం బలమైన సమాంతర వ్యవస్థగా వలంటీర్ల వ్యవస్థను తీర్చిదిద్దిందని ఆరోపించారు. దానిని ప్రజలపై వదిలారు. ఆ వ్యవస్థ ప్రజల్లోకి బలంగా చొచ్చుకెళ్లింది. కేవలం రూ.5 వేల జీతంతో వారిని కట్టిపడేశారు. అతేంద్రియమైన శక్తిని వారికి కట్టబెట్టారు. వారిని కట్టుబానిసలు చేసుకున్నారు. అయితే వారికిచ్చిన శక్తిని తన రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ మార్చారు అంటూ పవన్ కల్యాణ్ వైసీపీ వ్యూహాన్ని బయటపెట్టారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా జరుగుతున్న ఉపయోగాలు కంటే.. చెడు ఎక్కువ ఉందని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారనే ప్రచారం జరుగుతుంది.వలంటీర్ల వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆసరాగా తీసుకుని వైసీపీ ప్రజాప్రతినిధులు అటు సోషల్ మీడియా టార్గెట్ చేసింది. పవన్‌పైనా జనసైనికులపైనా తీవ్ర విమర్శలు చేసింది. డిబేట్లలో మాటల తూటాలు పేలాయి. దీంతో పవన్ కల్యాణ్ ఇంకాస్త పదును పెంచారు. వలంటీర్ల వ్యవస్థ విషయంలో పూర్తి స్టడీ చేసి మరీ రంగంలోకి దిగారు. తనకు వలంటీర్లపై వివక్ష లేదంటూనే తానెందుకు అలా మాట్లాడానో వివరణ ఇచ్చారు. అదే సమయంలో ఈ వ్యవస్థపై పోరాటం చేస్తానని ప్రకటించారు. అదే తరుణంలో వలంటీర్లు సేకరించిన ఈ డేటాను హైదరాబాద్ నానక్ రామ్ గూడలోనా ఎఫ్ఓఏ అనే సంస్థకు ఇచ్చిందని పవన్ కల్యాణ్ ఆధారాలతో సహా బయటపెట్టారు. వాలంటీర్లు సేకరిస్తున్న సున్నితమైన డేటా ఎక్కడికి వెళ్తుంది.. ఎటుపోతోంది..? అని పవన్ ప్రశ్నించారు. వలంటీర్లకు రోజుకు కేవలం రూ.164.38 పైసలు వేతనం ఇస్తూ జగ్గు భాయ్ చేయిస్తున్న పాడు పనిలో భాగం కావొద్దని వాలంటీర్లకు తెలియజేశారు. వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తే కేంద్రం తీసుకువచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ ప్రకారం శిక్ష తప్పదని పవన్ హెచ్చరించారు. వాలంటీర్లతో తనకు ఇబ్బంది కాదని. జనసేనకు – జగ్గు భాయ్‌కి మధ్య జరిగే యుద్ధమిదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తనకు జరిగే సున్నితమైన అంశం అని జనసేనాని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.వాలంటీర్ల డేటా సేకరణ, అది నిక్షిప్తం చేస్తున్న చోటు, ఈ మొత్తం తతంగంపై జనసేన న్యాయ పోరాటం చేస్తుందని చెప్పారు. దిష్టి బొమ్మలు తగలబెడితేనో, ఫోటోలను చెప్పులతో కొడితేనో తాను వెనక్కు తగ్గే వ్యక్తిని అసలు కాదన్నారు.' నేను వాలంటీర్లు అందరినీ అనడం లేదు. తప్పు చేస్తున్న వారినే అంటున్నాము. అందరూ భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు. వాలంటీర్లు సేకరించిన డేటా వాట్సప్ గ్రూపుల్లో బయటకు వెళ్తోంది. మీరు అందరూ సేకరించిన డేటా హ్యాక్ చేయడానికి ఒక్క వ్యక్తి చాలు. అయినా ప్రజల ఇంటి గుట్టు వాలంటీర్లకు ఎందుకు తెలియాలి..? వారి పరిధిలోని ఇళ్లలో ఎవరు పుష్పవతి అయినా, గర్భవతి అయినా వాలంటీర్లకు తెలియాల్సిన అవసరం ఏంటి..? మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారు అనేది వాలంటీర్లకు ఎందుకు..? .' అని జనసేనాని నిలదీశారు.'జగన్ లేనప్పుడు, వాలంటీర్లు లేనప్పుడు పింఛన్లు ఇవ్వలేదా..?, దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పట్లోనే పింఛన్లు అందరికీ అందేవి. ఈ వాలంటీర్లు వచ్చాకే పింఛన్లు ఇస్తున్నారా..?' అని పవన్ కల్యాణ్ నిలదీశారు. 'ఆడబిడ్డలు ఉన్నవారు చాలా జాగ్రత్త. మన ఇంటి ఆడబిడ్డ బయటకు వెళ్తేనే మనం ఎప్పుడు వస్తుందా అని భయపడతాం. మనం ఇచ్చే సమాచారమే జగ్గు భాయ్ ఆస్తి,బలం. వాలంటీర్లు ఆధార్, ఓటర్ కార్డ్, పాన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, బిల్డింగ్ డీటెయిల్స్, ఇంట్లోని వారి పూర్తి వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, ఒంటరి, వితంతు మహిళల వివరాలు, యువతులు వివరాలు, వేలిముద్రలు, ఐరిస్, వంశ పారంపర్యం కూడా తెలుసుకుంటున్నారు. డేటా తీసుకోవడానికి వాలంటీర్లకు కనీసం నియమ నిబంధనలు, మోరల్ కోడ్ కూడా లేవు. వాలంటీర్ల విషయంలో నాకు ఎలాంటి వ్యక్తిగత ఇబ్బంది లేదు. మనం ఒకరికి ఇల్లు అద్దెకు ఇవ్వాలంటేనే ఎన్నో ఆలోచిస్తాం. అలాంటిది మన ఇంట్లోకి నేరుగా వచ్చేస్తున్న వాలంటీర్లను ఎందుకు అడ్డుకోలేకపోతున్నాం. డేటా ఇవ్వకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామంటే కుదరదు. సంక్షేమ పథకాలు పొందడం అనేది పౌరునిగా ప్రాథమిక హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కచ్చితంగా సంక్షేమం అందించాల్సిందే. ప్రభుత్వం అందించే సంక్షేమం వ్యక్తిగత వ్యవహారం కాదు అది ప్రజల ఉమ్మడి వ్యవహారం.' అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. మొత్తానికి పవన్ కల్యాణ్ వలంటీర్ల వ్యవస్థపై చేసిన కామెంట్స్ వైసీపీని ఇరుకున పడేసిందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ విమర్శలు చేస్తూనే ఉన్నప్పటికీ పవన్ సంధించే ప్రశ్నలకు మాత్రం సమాధానాలు చెప్పలేకపోతుంది. దీంతో పవన్ కల్యాణ్ ట్రాప్‌లో వైసీపీ పడినట్లేనని అంటున్నారు. ఇకపోతే పవన్ కల్యాణ్ నెక్ట్స్ టార్గెట్ గ్రామ సచివాలయ వ్యవస్థపైనేనని ప్రచారం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు గ్రామ సచివాలయ వ్యవస్థను ఎందుకు తీసుకొచ్చారు? అంటూ పవన్ కల్యాణ్ చెప్పకనే తన మరోపోరాటం ఏదో చెప్పేశారు.

# ఎన్డీయే సమావేశానికి పవన్...?



**కాకినాడ, జూలై 14 :**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉన్నట్లు సర్వేలు చెప్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. ఈ పరిణామాలు బీజేపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో విపక్షాలన్నీ ఏకమవుతుండటం.. వరుస మీటింగ్‌లు పెట్టుకోవడం తెలిసిందే. బీజేపీని గద్దె దించేందుకు జాతీయ స్థాయిలో విపక్షాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుంది. ఇదే తరుణంలో బీజేపీ కూడా ఎన్డీఏ కూటమి బలం చూపాలని భావించింది. తామేం బలహీనం కాదని చాలా స్ట్రాంగ్‌గా ఉన్నామని చూపేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల మీటింగ్ నిర్వహించాలని డిసైడ్ అయ్యింది. ఇందులో భాగంగా ఈనెల 18న ఢిల్లీ వేదికగా ఈ మీటింగ్ జరగనుంది. అయితే ఈ సమావేశానికి ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలను మాత్రమే ఆహ్వానిస్తుందా? లేక గతంలో మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలను కూడా ఆహ్వానిస్తుందా అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇకపోతే ఈ ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి తెలుగు రాష్ట్రాల్లో మిత్రపక్షమైన జనసేనను ఆహ్వానిస్తుందా? లేక అధికారంలో లేదని పక్కన పెడుతుందా అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కేంద్రంలోని ప్రముఖులు పర్యటించారు. కానీ ఆ పర్యటనలో జనసేనను ఆహ్వానించడం కానీ పవన్ కల్యాణ్‌తో భేటీ అవ్వడం వంటి పరిణామాలు చాలా అరుదుగానే కనిపించాయి. మరి ఈ ఎన్డీయే సమావేశంలో పవన్ పాత్ర ఎలా ఉండబోతుంది అనేదానిపై ఉత్కంఠ రేపుతోంది.దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలు ఏకమవుతున్న వేళ ఈ నెల 18న ఢిల్లీలోని అశోకా హోటల్ వేదికగా ఎన్డీయే పక్షాల భేటీ జరగబోతోంది. ఈ భేటీతో ఎన్డీఏ సత్తా ఏమిటో కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షాలకు చూపించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా మిత్రపక్షాలతో సమావేశం కావాలని నిర్ణయించింది. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి..గతంలో మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలను కలుపుకుని ముందుకు వెళ్లాలా? లేక ప్రస్తుతం ఉన్న భాగస్వామ్య పార్టీలతోనే ఎన్నికలకు వెళ్లాలా అనేదానిపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీకి ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానం వచ్చిందో అన్నది సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి మిత్ర పక్షంగా జనసేన పార్టీ ఉంది. అయితే ఈ పార్టీని ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి ఆహ్వానిస్తుందా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. గతంలో 2014-2019 సమయంలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి నాడు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించింది. అయితే నాడు ఉన్న బంధాలు నేడు అంతగా లేవనే ప్రచారం జరుగుతుంది. నాడు బీజేపీతో జనసేనకు మంచి సంబంధాలు ఉన్నాయని నేడు అవి అంతగా లేవనే ప్రచారం ఉంది. పవన్ కల్యాణ్ ఏపీలోని బీజేపీ నాయకత్వంతోపాటు బీజేపీ అగ్రనాయకత్వంపైనా అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు రెండు కారణాలున్నాయి. వైసీపీతో తెగదెంపులు తెంచుకోకపోవడం ఒకటి అయితే ఏపీలోని బీజేపీ తమకు అనుకూలంగా లేకపోవడం మరోకారణం. అంతేకాదు బీజేపీ అగ్రనాయకత్వం పవన్ కల్యాణ్‌కు రూట్ మ్యాప్ ఇవ్వకపోవడం మరోకారణంగా జనసేన చెప్తోంది. ఈ పరిణామాలు బీజేపీ అధిష్టానం, జనసేన పార్టీల మధ్య కొంత గ్యాప్ రావడానికి కారణమయ్యాయనే ప్రచారం కూడా లేకపోలేదు. 2014ఎన్నికల్లో జనసేన పార్టీ టీడీపీ, బీజేపీకి మద్దతు ఇచ్చింది. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా అటు బీజేపీ ఇటు టీడీపీ అభ్యర్థులకు ఓటెయ్యాలని పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. పవన్ కల్యాణ్ మద్దతుతో ఇటు రాష్ట్రంలో టీడీపీ అటు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఎన్డీఏ మిత్రపక్షంగా పవన్ కల్యాణ్ కొనసాగారు. 2014-19హయాంలో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూడా హాజరయ్యారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ పొత్తులు వికటించాయి. పట్టుమని మూడేళ్లు కూడా నిలవలేదు. టీడీపీ,బీజేపీల మధ్య పొత్తు చెడింది. 2019 ఎన్నికల్లో జనసేన సైతం ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో జనసేన, టీడీపీ,బీజేపీలు విడివిడిగా పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయాయి. అనంతరం బీజేపీకి మళ్లీ జనసేన దగ్గరైంది. పొత్తు పెట్టుకుంది. అప్పటి నుంచి బీజేపీ మిత్రపక్షంగా జనసేన పార్టీ కొనసాగుతుంది. అయితే ఇటీవల జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించిన సందర్భాలు లేవు అనే తెలుస్తోంది. జనసేన ఏపీలో అధికారంలో లేని పార్టీ కావడం ఒకటి అయితే కనీసం ఒక ఎంపీ కూడా లేరు. ఈ పరిణామాలతో పవన్ కల్యాణ్‌ను ఎన్డీఏ భాగస్వామ్య సమావేశాలకు ఆహ్వానించలేదనే ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని ముచ్చెమటలు పట్టిస్తుంది. ఇలాంటి తరుణంలో విపక్షాలకు ధీటుగా ఎన్డీఏ సిద్ధం కావాలని నిర్ణయించింది. ఈ మేరకు మిత్రపక్షాలతో భేటీ అయ్యి భవిష్యత్ కార్యచరణపై చర్చించాలని తీర్మానించింది. అయితే ఈ భేటీకి జనసేనాని ఆహ్వానం అందిందా?లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి ఆహ్వానం పంపినట్లు అటు బీజేపీ అగ్రనాయకత్వం కానీ ఇటు అందింది అని జనసేన పార్టీకానీ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.ప్రస్తుతం ఏపీలో బీజేపీ బలహీనంగా ఉంది. కానీ జనసేన మాత్రం దూసుకెళ్తుంది. పవన్ కల్యాణ్ ఏదోఒక అంశంపై బాంబు పేల్చడంతో ఏపీ రాజకీయం పవన్ వర్సెస్ జగన్‌గా మారిపోయింది. ఈక్రమంలో బీజేపీకి ఊపు రావాలంటే అందుకు పవన్ కల్యాణ్‌తో కలిసి నడిస్తేనే మంచిదని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానిస్తే తమకే మంచిదని ఏపీ బీజేపీ భావిస్తోంది. ఇప్పటి వరకు ఆహ్వానం అందలేదు. అయితే గురువారం బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి బాధ్యతలు చేపట్టనున్నారు. దగ్గుబాటి పురంధేశ్వరిపై ఒత్తిడి పెంచి పవన్ కల్యాణ్‌కు ఆహ్వానం అందేలా చేస్తారనే ప్రచారం జరుగుతుంది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి ఆహ్వానం పంపాలని బీజేపీ హైకమాండ్‌కు కొత్త చీఫ్ ద్వారా ప్రతిపాదన పెట్టిద్దామనే చర్చ ఏపీ బీజేపీలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు పవన్ కల్యాణ్‌సైతం బీజేపీపై అసంతృప్తితో ఉన్నప్పటికీ బీజేపీకి దగ్గరయ్యేలానే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పార్టీలో చర్చ జరుగుతుందట. పవన్ చేస్తున్న ప్రతీ విమర్శల్లో తనకు కేంద్రం ఇచ్చిందని చెప్పుకుంటున్నారు. అంటే కేంద్రంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయి అని పవన్ కల్యాణ్ ప్రజలకు సంకేతాలిస్తున్నారు. ఇంతలా వ్యవహరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆహ్వానం పంపిస్తే రాష్ట్రంలో బీజేపీ బాగుటుందని.. వచ్చే ఎన్నికల్లో ఉనికిని కాపాడుతుందని కాషాయదళం భావిస్తుంది. మరి బీజేపీ అగ్రనాయకత్వం ఈ విషయంలో ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ట్రినిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కాకినాడ**

రమణయ్యపేట ఆంజనేయ నగర్ ఆదర్శ వయోవృద్ధుల ఆశ్రమ0లో ట్రినిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ షాలిని మాట్లాడుతూ వృద్ధాప్యంలో కీళ్లకు సంబంధించిన వ్యాధులు వేధించే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కీళ్లలో నొప్పి లేదా వాపు, చర్మంపై ఎర్రటి మచ్చలు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కండరాల బలహీనత తదితర లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ శాలిని తెలిపారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు శారీరికంగా అనారోగ్యంగా ఉన్నా వైద్యులను సంప్రదించలేని పరిస్థితి అని అన్నారు. ఇటువంటి స్థితిలో సామాజిక బాధ్యతగా కార్పొరేట్ ఆసుపత్రి అయిన ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## తిరుపతి నూతన బస్టాండుకు ఈ నెలలోనే టెండర్లు

**తిరుపతి**

తిరుపతిలో రూ.400 కోట్లతో 13 ఎకరాల్లో ఇంటర్ మోడల్ సెంట్రల్ బస్టేషన్ ఏర్పాటుకు డీపీఆర్ డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేశామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. దీనికి గతేడాది ఆర్టీసీతో ఎంవోయూ జరిగిందని ఈ నెలలోనే టెండరు దశ పూర్తవుతుందన్నారు. కృష్ణ పట్నం పోర్టుకు కనెక్టివిటీ ప్యాకేజీ 2, 3, 4 జాతీయ రహదారుల నిర్మాణానికి డిజిటల్ విధానంలో గురువారం ఉదయం తిరుపతి తారకరామా స్టేడియంలో శంకుస్థాపన చేశాక జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రేణిగుంట – నాయుడుపేట మధ్య రూ.2300కోట్లతో జరుగుతున్న 6లేన్ల జాతీయ రహదారి పనులు వచ్చే ఏడాది జనవరికల్లా పూర్తవుతాయన్నారు. ఏపీలో 7 గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణాలు చేపట్టగా బెంగుళూరు- చెన్నై, కోలారు జిల్లా బేతమంగళం-చిత్తూరు జిల్లా గుడిపాల, చిత్తూరు-చెన్నయ్ సమీపంలోని తచ్చూరు మార్గాలు వీటిలో ప్రధానమైనవన్నారు. ప్రస్తుతం బెంగళూరు- చెన్నై ప్రయాణ సమయం 6 నుంచి 7 గంటలుందని హైవే పూర్తయితే రెండున్నర గంటల్లో వెళ్లిపోవచ్చున్నారు. వివిధ దశల్లోని ఎన్‌హెచ్ పనుల ఫొటో ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు...!!

## కార్ల దొంగల అరెస్టు

**బాలానగర్**

జల్సాలకు అలువాటు పడి ఈజీ మనీ కోసం కార్లను కిరాయికి తీసుకొని వాటిని తనఖా పెటే ముఠాను పోలీసులు అరెస్టు చేసారు. శాపూర్ నగర్ లోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో బాలానగర్ డిసిపి శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్లను కిరాయికి తీసుకొని వాటిలో ఉన్న జీపీఎస్ సిస్టమ్ ను తొలగించి, కార్లను మరో పార్టీ వద్ద తాకట్టు పెట్టి అందినంత నగదుతో ఉడాయించే ముఠాను అరెష్ట్ చేసిన బాలానగర్ ఎస్వోటీ మరియు సనత్ నగర్ పియస్ పోలీసులు. ఇద్దరు నింధితులు ప్రవీణ్ కుమార్(39), మహమద్ ఓమర్(28) లను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి వివిద కపెనీలకు చెందిన 16కార్ల స్వాధీనం చేసుకున్నారని డిసిపి తెలిపారు. మరో నింధితుడు అహ్మద్ అలీ పరారీలో ఉన్నాడని తెలిపాడు.

## అసురగణ రుద్ర' నుంచి నీ కనులలో పాట విడుదల



నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న మెడికల్ క్రైం థ్రిల్లర్ 'అసురగణ రుద్ర'. మురళీ కాట్రాగడ్డ దర్శకుడిగా పరిచయమౌతున్న ఈ చిత్రాన్ని కమ్ముల ప్రొడక్షన్స్ పతాకంపై మురళీ వంశీ నిర్మిస్తున్నారు.తాజాగా ఈ చిత్రం నుంచి 'నీ కనులలో' పాటని విడుదల చేశారు మేకర్స్. శేఖర్ చంద్ర ఈ పాటని మళ్ళీ మళ్ళీ వినాలనిపించే బ్యూటీఫుల్ మెలోడి కంపోజ్ చేశారు. సిద్దార్థ్ మీనన్ లైవ్లీ గా పాడిన ఈ పాటకు నికేష్ కుమార్ దాసగ్రంధి ఆకట్టుకునే సాహిత్యం అందించారు. ఈ పాటలో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ ని చాలా ప్లజంట్ గా ప్రజెంట్ చేశారు.మురళీ శర్మ, ఆమని, శత్రు, అమిత్, అభినయ, దేవీ ప్రసాద్ లాంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అమరనాథ్ బొమ్మిరెడ్డి కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ పట్నాయక్ ఎడిటర్.
నటీనటులు: నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్, మురళీ శర్మ, ఆమని, శత్రు, అమిత్, అభినయ, దేవీ ప్రసాద్ తదితరులు

## ఒక్కరోజు ... 48 గంటలు



ఇందిరా ఆర్ట్ క్రియేషన్స్ వంశీ రాజు సమర్పించు ప్రీతి క్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం " ఒక్కరోజు ... 48 గంటలు " ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది అని ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు .
ఆదిత్య ,రేఖ నిరోషా జంటగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిరంజన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒక్కరోజు సినిమా ట్రైలర్ లాంచ్ త్వరలో సి కళ్యాణ్ గారి చేతులమీదుగా జరుగుతుందని , జులై లో నే ఈ చిత్రం విడుదల అవుతుంది అని తెలిపారు.
డైమండ్ ని రక్షించటానికి హీరో టైం ట్రావెలింగ్ ని వాడుకొని ఎలా విజయం సాధించాడు
అనేది సినిమా అని ప్రొడ్యూసర్ కిరణ్ రెడ్డి , డైరెక్టర్ నిరంజన్ తెలిపారు.
సమర్పణ : వంశీ రాజు, హీరో : ఆదిత్య బద్వేల హీరోయిన్ : రేఖ నిరోషా

## నాతో నేను'లో 'రాజంపేట రాణి' లిరికల్ సాంగ్ లాంచ్



సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజపుత్ ప్రధాన పాత్రధారులుగా శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్ట్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈ చిత్రంలోని రాజంపేట రాణిని అంటూ సాగే ప్రత్యేక గీతాన్ని శేఖర్ మాస్టర్ విడుదల చేసారు. సత్య కశ్యప్ సంగీతం అందించారు. శాంతి స్వరూప్ సాహిత్యం అందించిన ఈ పాటను గీతామాధురి ఆలపించారు.
శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ "జబర్దస్తే' ఆర్టిస్ట్‌గా శాంతి కుమార్ అందిరికీ పరిచయమే. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేసి సినివుమా దర్శకత్వ బాధ్యత తీసుకున్నాడు. ఈ చిత్రంలోని 'రాజంపేట రాణిని' అంటూ సాగే మాస్ బీట్ పాటను చూశా. సంగీతం, కొరియోగ్రఫీ చాలా బావుంది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నా. జబర్దస్తే నుంచి వెళ్లిన వేణు 'బలగం' చిత్రంతో పెద్ద పేరు తెచ్చుకున్నాడు శాంతి కుమార్ మంచి గుర్తింపు తెచ్చుకుంటారని ఆశిస్తున్నా" అని అన్నారు.
శాంతికుమార్ మాట్లాడుతూ "జబర్దస్తే కమెడీయన్‌గా ప్రేక్షకులు నన్ను ఆదరించారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేసి దర్శకుడిగా తొలి ప్రయత్నం చేశాను. కథ, మాటలు , పాటలు నేనే రాసుకుని చక్కని నిర్మాతల సహకారంతో ఈ సినిమా పూర్తి చేశాం. శేఖర్ మాస్టర్ ఈ మాస్ పాటను విడుదల చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు."నాతో నేను' చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఈ నెల 21 ప్రేక్షకుల ముందుకు రానుంది అని నిర్మాత చెప్పారు



## సినిమా మీద ప్రేమ చూపిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్..



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని ఎస్‌కేఎన్ నిర్మించారు. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే బేబీ సినిమాలోని పాటలు సెన్సేషన్‌ను క్రియేట్ చేశాయి. విజయ్ బుల్గానిన్ ఇచ్చిన సంగీతం సినిమాకు ప్రాణంగా నిలిచింది. టీజర్, ట్రైలర్‌లో సాయి రాజేష్ రాసిన డైలాగ్స్ అందరినీ కదిలించాయి. ఈ మూవీ జూలై 14న రిలీజ్ అయింది. అయితే జూలై 13న వేసిన ప్రీమియర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ ఈ ప్రీమియర్ షోను వీక్షించారు. ప్రీమియర్ షో అనంతరం చిత్రయూనిట్ మాట్లాడుతూ..విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేను సినిమా గురించి మాట్లాడటానికి రాలేదు. ఆడియెన్స్ ఇంత బాగా సినిమా మీద ప్రేమ చూపిస్తున్నారు.. ఇక్కడకు వచ్చిన అందరికీ థాంక్స్. సాయి రాజేష్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఎస్‌కేఎన్, ధీరజ్‌లను చూస్తుంటే గర్వంగా ఉంది. ఆనంద్, వైష్ణవి, విరాజ్ ఇలా అందరూ కలిసి ఏడిపించారు. ఈ సినిమా టీమ్ ను చూస్తుంటే గర్వంగా ఉంది నాకు? సినిమాను చూసి అందరూ ఎంజాయ్ చేయండి. సినిమా గురించి మళ్లీ తరువాత మాట్లాడుకుందామ'ని అన్నారు.
నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ.. 'రెండున్నరేళ్లుగా కంటెంట్‌ను మాత్రమే నమ్మి సినిమాను తీశాం. నా స్నేహితుడు సాయి రాజేష్ తీసిన సినిమా. మాస్ డైలాగ్స్, పంచ్ డైలాగ్స్ కాదు.. నేను కంటెంట్‌ను నమ్మాను. టాక్సీవాలా తరువాత నేను ఈ సినిమాను తీయాలని అనుకున్నాను. ఈ తరం వాళ్లు ప్రేమలో పడాలన్నా, ప్రేమ గురించి తెలుసుకోవాలన్నా కూడా బేబీ సినిమా వాళ్లకు పుస్తకంలాంటిది. ఆనంద్, వైష్ణవి, విరాజ్ అద్భుతంగా నటించారు. నన్ను నమ్మి ఆనంద్‌ను విజయ్ నా చేతుల్లో పెట్టాడు. రేపటి నుంచి బేబీ సంచలనాలు సృష్టించబోతోన్నాం. కల్ట్ బొమ్మ ఇచ్చామ'ని అన్నారు.
సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'ఇంత మంచి రెస్పాన్స్ వస్తుందని అనుకోలేదు. నన్ను మొదటి నుంచి నమ్మిన ఎస్‌కేఎన్, మారుతి గారికి థాంక్స్' అని అన్నారు.
మారుతి మాట్లాడుతూ.. 'మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఇంత మంచి సినిమాను తీసిన సాయి రాజేష్‌కు థాంక్స్. ఈ సినిమాతో సాయి రాజేష్ నాకు ఫేవరేట్ డైరెక్టర్ అయ్యాడు. మంచి సినిమా తీశాడు. సాయి రాజేష్ మా ఫ్రెండ్ అవ్వడం గర్వంగా ఉంది. ఎస్‌కేఎన్ మూడేళ్లు కష్టపడ్డాడు. ఆనంద్, వైష్ణవి, విరాజ్‌లు అద్భుతంగా నటించారు. రేపటి నుంచి ఈ సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తుంద'ని అన్నారు.
ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ.. 'ఏం మాట్లాడాలో నాకు తెలియడం లేదు. బయట రోడ్లన్నీ బ్లాక్ అయ్యాయి. ఇదంతా మన సినిమాకే జరిగిందా? అని అనిపిస్తుంది. థియేటర్లో అరుపులు వినిపిస్తున్నాయి. ఏడుపులు వినిపిస్తున్నాయి. నన్ను నమ్మి నాకు ఈ సినిమాను ఇచ్చిన సాయి రాజేష్ అన్న, ఎస్‌కేఎన్ అన్నకి థాంక్స్. వైష్ణవి, విరాజ్‌ల సీన్లకు నేను అరుస్తున్నాను' అని అన్నారు.
వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. 'ఏం మాట్లాడాలో నాకు అర్థం కావడం లేదు. సినిమా అందరికీ నచ్చుతుంద'ని అన్నారు.విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ.. 'థియేటర్లో అందరూ అలా అరుస్తుంటే నాకు కొత్తగా ఉంది. నేను నటించిన ఏ సినిమాలకు ఇలా జరగలేదు. ఆనంద్ నటనకు నాకు ఏడుపు వచ్చింది. వైష్ణవి అద్భుతంగా నటించింది. ఇంతాప్రేమను చూపిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.
రాశీ ఖన్నా మాట్లాడుతూ.. 'సినిమా అద్భుతంగా ఉంది. నాకు నా స్కూల్ డేస్ గుర్తుకు వచ్చాయి. ఆనంద్, వైష్ణవి, విరాజ్‌లు చక్కగా నటించారు. నాకు మామూలుగానే లవ్ స్టోరీ సినిమాలంటే ఇష్టం. సాయి రాజేష్ గారు అద్భుతంగా తీశారు. ఎస్‌కేఎన్ గారు ఎప్పుడూ కంటెంట్ ఉన్న సినిమాలు తీస్తుంటారు. సంగీతం బాగుంది. ప్రతీ పాట నాకు చాలా నచ్చింది. ఇదో అందమైన ప్రేమ కథ. అందరూ చూసి ఎంజాయ్ చేయండ'ని అన్నారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950